# అధ్యాయము 16

# ప్రాయశ్చిత్త దినము

పవిత్రత మరియు అపవిత్రతను గూర్చిన నిబంధనలను ఇచ్చిన విభాగము తరువాత (అధ్యాయములు 11-15), ప్రాయశ్చిత్త దినమును గూర్చిన కట్టడలను లేవీయకాండము ఇస్తుంది. ఈ అధ్యాయము ఈ పుస్తకమునకు మధ్యలో ఉండడం[1] మరియు పంచగ్రంథములలో మూడవ గ్రంథమైన లేవీయకాండము పంచగ్రంథములకు మధ్యలోనే ఉండడం అనేది యాదృచ్ఛికము కాదు. 16వ అధ్యాయములో చర్చించబడిన విషయము ధర్మశాస్త్రము యొక్క విమోచనా పథకమునకు కేంద్రముగా ఉన్నది. ఈ దినము యొక్క ప్రాముఖ్యత మరియు దానితో సంబంధించిన నియమముల ప్రాముఖ్యత ఈ అధ్యాయము యొక్క ఆఖరు వచనములో ఉద్ఘాటించబడినది, బయలుపరచబడినది ఇశ్రాయేలునకు "నిత్యమైన కట్టడ"గా ఉండాలి అని దేవుడు అక్కడ చెప్పాడు (16:34).

ప్రాయశ్చిత్త దినము నిజముగానే "నిత్యమైన కట్టడగా" మారింది. నిజానికి, "యూదుల క్యాలెండరులోనే ఇది అత్యంత గంభీరమైన దినము"గా ఉంది.[2] దీని ఆచరణ పాతనిబంధనలోని చరిత్ర పుస్తకములలో ప్రస్తావించబడకపోయినప్పటికీ, చరిత్ర ఆద్యంతం యూదులు దీనిని ఆచరించినట్లు రుజువులు సూచిస్తున్నాయి.[3] నేడు ఇది దాని హెబ్రీ పేరైన *Yom Kippur*గా ప్రసిద్ధము. ఈ దినము చాలా విశిష్టమైనది; ప్రత్యక్ష గుడారములోని అత్యంతపరిశుద్ధ స్థలములో ఒక మానవుడు ప్రవేశించుటకు అధికారము పొందిన ఒకే ఒక తరుణం ఈ దినమందే. ఈ అధ్యాయములో కనుగొనబడిన నియమములచే అతిపరిశుద్ధ స్థలములోనికి తన ప్రవేశము పరిమితం చేయబడినది.

ఈ వాక్యభాగము యొక్క సందేశము నేడు మనకు నివేదించాలి. ఇది "ప్రాయశ్చిత్తము"ను గూర్చినది, పాపముల క్షమాపణను గూర్చినది (16:34). ఆంగ్లపదమైన "atonement [ప్రాయశ్చిత్తము]" లేవీయకాండము 16లో పదిహేను సార్లు ఉంది, ఈ పదము హెబ్రీ పదమైన כָּפַר (*కపర్*)ను అనువదిస్తుంది, దీని అర్థము "కప్పివేయడం, ప్రాయశ్చిత్తం చేయడం, అనుకూలపరచడం, శాంతింపజేయడం."[4] ప్రాయశ్చిత్త దినమున ఇశ్రాయేలు యొక్క పాపములు "కప్పబడేవి," అంటే అవి కడుగబడేవి లేదా తొలగింపబడేవి.

ఈ అధ్యాయము హేతుబద్ధముగా అమర్చబడినది, మొట్టమొదటిగా ఈ నియమములను ఇచ్చుటకు గల నేపథ్యమును ఇస్తుంది. తరువాత, ఎట్టి బలులను అర్పించాలో బయలుపరుస్తూ దేవుడు ప్రజలను కట్టడలను స్వీకరించుటకు సిద్ధపరిచాడు. తరువాత ప్రధాన యాజకునికి ప్రాయశ్చిత్తము ఎలా చేయాలో వివరించాడు, తరువాత ప్రజలకు మరియు ఆ తరువాత ప్రత్యక్ష గుడారమునకు.

ఆఖరుగా, ప్రాయశ్చిత్త దినమున వ్యక్తిగతముగా ఇశ్రాయేలీయులు ఏమేమి చేయాలో చెప్పబడ్డారు, మరియు ఈ నియమములను నిత్యమైన కట్టడలుగా పాటించాలని దేవుడు వారికి ప్రకటించాడు.

## ఈ నిర్దేశముల యొక్క నేపథ్యము (16:1)

**[1]అహరోను ఇద్దరు కుమారులు యెహోవా సన్నిధికి సమీపించి చనిపోయిన తరువాత యెహోవా మోషేతో మాటలాడి ఇట్లనెను.**

అధ్యాయములోని మొదటి వాక్యము తరువాత ఇవ్వబడబోవుచున్న ప్రత్యక్షతకు ఒక చారిత్రికమైన నేపథ్యాన్ని అందిస్తుంది.

**వచనము 1. అహరోను ఇద్దరు కుమారులు యెహోవా సన్నిధికి సమీపించి చనిపోయిన తరువాత** దేవునిచే ఈ నియమములు ఇవ్వబడినవి. ఇక్కడ ప్రస్తావన దేవుని ముందు తాము "వేరొక అగ్ని"ని అర్పించుట వలన **యెహోవా**చే చంపబడిన నాదాబు మరియు అబీహులను గూర్చినది (10:1, 2). ఇక్కడ ఇవ్వబడిన నియమములు (వాటిలో ఒక కనీస భాగమైనా) యాజకులైనవారు నాదాబు మరియు అబీహులు చేసినట్లుగా పొరపాటులను చేసి ఫలితముగా తమ జీవితములను కోల్పోకుండా ఉండునట్లు ఇవ్వబడినట్లుగా ఉన్నవని లేవీయకాండము 16:2 స్పష్టపరుస్తుంది.

అట్టి విపత్తు మరలా సంభవించకుండా ఉండునట్లు దేవుడు ఆ సమయములో ఈ నియమములను ఇవ్వడం అనేది అర్థవంతముగానే ఉంది. కాని, 10వ అధ్యాయములోని సంఘటన జరిగిన వెంటనే గనుక ఈ నియమములు ఇవ్వబడినట్లయితే, చారిత్రకమైన సంఘటనల పరంపరను కొనసాగించుటకు మునుపు రచయిత ఎందునిమిత్తము వేరొక నియమముల అయిదు అధ్యాయములను మధ్యలో చెప్పాడు?

ఈ ప్రశ్నకు అనేకమైన సమాధానములు ఇవ్వవచ్చు, కాని 10వ అధ్యాయములోని సంఘటనలు జరిగిన తరువాతనే 11 నుండి 15 అధ్యాయములలో చెప్పబడిన నియమములు ప్రత్యక్షపరచబడినట్లుగా ఇక్కడి వాక్యము చెప్పుటలేదు లేదా సూచించుటలేదు అని గమనించడం చాలా ప్రాముఖ్యం. కాబట్టి, రచయిత యొక్క రచన అనేది ఇక్కడ చారిత్రకమైన, క్రమబద్ధమైన విధానాన్ని అనుసరించడం కంటే కూడా హేతుబద్ధమైన లేదా మానసికమైన ఒక క్రమమును అనుసరిస్తుంది అని భావిస్తే ఏ సమస్యా ఉండదు.

మునుపటి అయిదు అధ్యాయములలో ఇవ్వబడిన విషయానికి బహుశ ప్రాయశ్చిత్త దినము అనేది ఒక అంతిమ దశగా ఉండి ఉంటుంది. వ్యక్తిగత ఇశ్రాయేలీయుల నుండి (మరియు తమ వస్తువుల నుండి) తమ ధర్మసంబంధమైన అపవిత్రతను తీసివేసికొనుటను గూర్చి 11 నుండి 15 అధ్యాయములు చెప్తున్నవి; 16వ అధ్యాయము దేశము యొక్క సమూల ప్రాయశ్చిత్తమును గూర్చి, మరియు తన ప్రజల యొక్క పాపము వలన కలిగిన అపరాధమును తొలగించుటను గూర్చి మాట్లాడుతుంది.

సంవత్సరములో ఇశ్రాయేలు అంతయు కూడా పవిత్రపరచబడి దేవుని ముందు నీతిమంతులుగా నిలువబడు ఒక దినము యొక్క ప్రాముఖ్యతను గూర్చి ఉద్ఘాటించుటకు పవిత్రతను గూర్చిన నియమములు 10వ మరియు 16వ అధ్యాయములలో ఇవ్వబడిన సంఘటనలకు మధ్యలో పెట్టబడి ఉంటాయి.

## దినము యొక్క ముందస్తు ప్రదర్శనం (16:2-10)

ఆయన వివరించబోతున్న ఆ దినమున జరుగవలసిన వాటి యొక్క ముందస్తు ప్రదర్శనముతో దేవుని నిర్దేశములు ప్రారంభమౌతున్నాయి, ఆ దినమున అర్పించవలసిన అర్పణలను కూడా ఉద్ఘాటిస్తున్నాయి.

### అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశించుటకు ముందు జాగ్రత్తలు (16:2)

**[2]నేను కరుణాపీఠము మీద మేఘములో కనబడుదును గనుక నీ సహోదరుడైన అహరోను చావకయుండునట్లు అతడు మందసముమీది కరుణాపీఠము ఎదుటనున్న అడ్డతెరలోపలికి ఎల్లప్పుడును రాకూడదని అతనితో చెప్పుము.**

**వచనము 2.** అహరోను యొక్క ఇద్దరు కుమారులు అప్పుడే చంపబడ్డారు, బహుశ వారి పాపములో భాగము వారు వెళ్ళకూడని చోటికి వెళ్లి ఉంటారు: "వారు యెహోవా సన్నిధికి సమీపించి చనిపోయిన తరువాత" (16:1). బహుశ వారు అతిపరిశుద్ధ స్థలములోనికి వెళ్లి ఉంటారు, అలాగే "వేరొక అగ్ని"ని కూడా అర్పించి ఉంటారు. వారు ఇదే చేసారో లేదో గాని, అహరోను మరియు అతని తరువాత వచ్చే యాజకులందరూ కూడా దేవుడు నివసించు చోటైన అతిపరిశుద్ధ స్థలములోనికి ఆహ్వానించబడకుండా రావడం అంటే చావును ఆహ్వానించడమే అని వారు హెచ్చరించబడవలసిన అవసరత ఉంది! దేవుని నిర్దేశములను అలక్ష్యము చేయుట వలన కలిగే పర్యావసానముల యొక్క వెల్లడింపు ఇట్టివలే యాజకుని కుటుంబము చూసింది.

ఈ విషయములో దేవుని ఆజ్ఞలను వారు మీరినట్లయితే, దానికి పర్యావసానము మరణము అన్నట్లుగా ఉంది. అధీకృతము చేయబడకుండా వారు దేవుని చూచుటకు అనగా ఆయన **కరుణాపీఠము మీద మేఘములో కనబడు**నప్పుడు ఆయనను చూచుటకు వెళ్తే ఈ విధంగా మరణము సంభవించేది. మెట్టుకు, తన సాధారణ స్థితిలో ఏ మానవుడు కూడా దేవుని చూచి జీవించలేడు (నిర్గమ. 33:20; యోహాను 1:18; 1 తిమోతి 6:13-16; 1 యోహాను 4:12 చూడండి).

హెబ్రీ వాక్యమును అక్షరార్థముగా అనువదిస్తూ NASB అనువాదము **అహరోను ఆ అడ్డతెర లోపల ఉన్న పరిశుద్ధ స్థలములోనికి ఏ సమయములో కూడా వెళ్ళకూడదు** అని అనువదించింది. సుస్పష్టముగా, ఈ "పరిశుద్ధ స్థలము" నిబంధన **మందసము**లో ఉన్న అత్యంత పరిశుద్ధ స్థలముగా అనిపిస్తుంది, దానికి పైన "కరుణాపీఠము" ఉంది. అతి పరిశుద్ధ స్థలములోనికి ప్రధాన యాజకుడు ఎన్నటికీ కూడా అనుమతించబడలేదేమో అన్నట్లుగా ఈ వాక్యము అనిపిస్తుంది. కానీ, ప్రతి సంతవ్సరములోని ఒక దినమున

దానిలో ప్రవేశించుటకు ఈ అధ్యాయము అతనికి అధికారమునిస్తుంది గనుక, ఇక్కడి నిషేధము ఈ క్రింది విధముగా అనిపిస్తుండ వచ్చు: "తనకు ఇష్టమొచ్చిన సమయములో దానిలోనికి ప్రవేశించకూడదు, కాని దేవుడు ఎన్నుకొన్న ఆ దినమునే అతడు లోనికి ప్రవేశించాలి."[5]

2వ వచనములో వ్రాయబడియున్న "కరుణాపీఠము" రెండున్నర మూరల పెడల్పు మరియు ఒకటిన్నర మూరలు ఎత్తు గల బంగారు పలక అయ్యున్నది, మరియు ఇది మందిరములోని అతి పరిశుద్ధ స్థలములో నిబంధనా మందసము మీద ఉంచబడియున్నది. కరుణాపీఠమునకు ఇరు వైపుల రెండు కెరూబులు ఉన్నాయి (నిర్గమ. 25:17-21; 37:6-9). దేవుడు మోషేతో ఈ కెరూబుల మధ్య నుండి మాట్లాడాడు కాబట్టి (నిర్గమ. 25:22; 30:6; సంఖ్యా. 7:89), కరుణాపీఠము కొన్నిసార్లు దేవుని పాదపీఠముగాను లేక సింహాసనముగాను పరిగణించబడేది (కీర్తనలు 99:1, 5; 132:7).

"కరుణాపీఠము"గా అనువదించబడిన హెబ్రీ పదమైన כַּפֹּרֶת (*కప్పోరెత్*)నకు అర్థముపై చాలా వాదనలు ఉన్నాయి. ఒక సిద్ధాంతము ప్రకారము "కప్పుట" అనే అర్థమునిచ్చే ఒక పదము నుండి వస్తుంది, గనుక "పాపములను కప్పుకొను ఒక స్థలము" అనేది దాని అర్థమైయుండవచ్చు. మరొక ఆలోచన ప్రకారముగా "తుడిచివేయు" లేదా "ప్రాయశ్చిత్తము చేయు" అను అర్థములనిచ్చు ఒక పదము నుండి ఇది గ్రహించబడినది, కాబట్టి దాని అర్థము "ప్రాయశ్చిత్తము చేయు స్థలము" అనేది. LXX అనువాదము మాత్రము ఈ హెబ్రీ పదమును ἱλαστήριον (*హిలస్టేరియోన్*)గా అనువదిస్తుంది, దీని అర్థము "ఉపేక్షించు స్థలము" లేదా "ఉపేక్షణము" (రోమా. 3:25 చూడండి).[6]

## అర్పణల విషయములో ముందు జాగ్రత్తలు (16:3-5)

**[3]అతడు పాపపరిహారార్థబలిగా ఒక కోడెదూడను దహనబలిగా ఒక పొట్టేలును తీసికొని, వీటితో పరిశుద్ధస్థలములోనికి రావలెను. [4]అతడు ప్రతిష్ఠితమైన చొక్కాయి తొడుగుకొని తన మానమునకు సన్ననార లాగులు తొడుగుకొని, సన్ననార దట్టికట్టుకొని సన్ననారపాగా పెట్టుకొనవలెను. అవి ప్రతిష్ఠవస్త్రములు గనుక అతడు నీళ్లతో దేహము కడుగుకొని వాటిని వేసికొనవలెను. [5]మరియు అతడు ఇశ్రాయేలీయుల సమాజము నొద్దనుండి పాపపరిహారార్థబలిగా రెండు మేక పిల్లలను దహనబలిగా ఒక పొట్టేలును తీసికొని రావలెను.**

దేవుని సన్నిధిలోనికి ప్రవేశించే విషయములో (బహుశ ప్రాయశ్చిత్తము చేయాలనే ఆలోచనతో) తన సొంత ఆలోచనలను అనుసరించుట వలన కలిగే పర్యావసానములను గూర్చి అహరోనును దేవుడు హెచ్చరించిన తరువాత, వార్షికముగా ఏమి జరగాలో అనేది వివరిస్తూ ప్రాయశ్చిత్త దినము కొరకు ఆయనను సిద్ధపరచాడు. తరువాత కొన్ని వచనములు అర్పించవలసిన అర్పణల సిద్ధపాటును గూర్చి మాట్లాడుతున్నాయి. ఆ తరువాత వచనములు మరింత విపులంగా ఈ అర్పణలను గూర్చిన వివరణ

ఇస్తున్నాయి.

**వచనములు 3-5.** (ప్రధాన యాజకుడైన) **అహరోను** తీసికొనిరావలసిన బలిని గూర్చి ప్రకటిస్తూ దేవుడు తన నిర్దేశములను ప్రారంభించాడు: **పాపపరిహారార్థబలిగా ఒక కోడెదూడను దహనబలిగా ఒక పొట్టేలును తీసికొని**రావాలి (16:3). నిస్సందేహముగా, ఈ బలికి వ్యక్తిగతముగానే చెల్లించవలసి ఉంది. తన కొరకు తాను ప్రాయశ్చిత్తమును పొందుకొనిన తరువాతనే ప్రధాన యాజకుడు ప్రజల నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగలదు అని ఇక్కడి నియమము స్పష్టపరుస్తుంది. యాజకుడు **రావల**సిన స్థలము, **పరిశుద్ధస్థలము**, అనగా పవిత్ర స్థలమును గూర్చి కూడా వచనము 3 మాట్లాడుతుంది, మరియు ఇక్కడి ప్రస్తావన కేవలము గుడారములో ఉన్న పరిశుద్ధ స్థలమును మాత్రమే కాక పత్యక్ష గుడారములోని అన్ని పరిసరాలను గూర్చి మాట్లాడుతున్నట్లుగా ఉంది.

ప్రాయశ్చిత్త దినమున ప్రధాన యాజకుడు కార్యనిమగ్నుడై ఉన్నప్పుడు అతడు ధరించవలసిన వస్త్రములను కూడా దేవుడు వివరించాడు. పంచగ్రంథములో ఇతర స్థలములో వివరించబడిన ప్రధాన యాజకుని ఉడుపును గూర్చిన దివ్యమైన వస్త్రపు ముక్కలు ఇవి కావు. కాని, తన "పని బట్టలు"గా వీటిని పిలవవచ్చు. అవి చాలా సాధారణమైనవి, పరిశుభ్రమైనవి, మరియు ఆ పనికి తగినవి: **ప్రతిష్ఠితమైన చొక్కాయి**, **మానమునకు సన్ననార లాగులు**, **సన్ననార దట్టి**, మరియు **సన్ననారపాగా** (16:4). ఈ వస్త్రములను ధరించుటకు మునుపు ప్రధాన యాజకుడు **నీళ్లతో దేహమును కడుగుకొని** వీటిని ధరించాలని దేవుడు ప్రత్యేకముగా చెప్పాడు, దీనికి కారణము నిస్సందేహముగా తన ధర్మసంబంధమైన పవిత్రతయై ఉంటుంది. తన అధికారిక వస్త్రములవలే ఇవి రమ్యమైనవి కాకపోయినప్పటికీ, అవి **ప్రతిష్ఠవస్త్రములు**. కాబట్టి వివరింపబడబోవుచున్న ఆ పవిత్ర సందర్భము కొరకే వీటిని ప్రధాన యాజకుడు ధరించాలి.

రాజుకు సహితము సరిపడునట్లుగా అనిపించే ప్రధాన యాజకుని వాడుకైన వస్త్రములకును మరియు ఈ అతడు కేవలము సాధారణ సేవకునిగా అనిపించునట్లు చేసే ఈ సాధారణ దుస్తులకు మధ్యగల వ్యత్యాసములను వ్యాఖ్యాతలు గమనించారు. అతడు దేవుని సన్నిధి యెదుట కనబడాలి గనుక, అతడు సేవకుని వస్త్రములను ధరించుకొని రావాలి అనడం సమంజసమే అని వారు సూచించారు. గర్వముగా కాక, దీనముగా, తనకొరకు మరియు తన దేశము కొరకు పశ్చాత్తాపమును కోరుతూ అతడు దేవుని సన్నిధికి ప్రవేశించాలి.

అర్పణలుగా ఉపయోగించుటకు ప్రజలు (అలాగే యాజకులు) జంతువులను ఇవ్వాలని వాక్యము తరువాత బయలుపరుస్తుంది. ఇక్కడ కావాల్సినవి **పాపపరిహారార్థబలిగా రెండు మేక పిల్లలను దహనబలిగా ఒక పొట్టేలును** (16:5).

## అర్పణలను అర్పించడం (16:6-10)

**[6]అహరోను తన కొరకు పాపపరిహారార్థబలిగా ఒక కోడెను అర్పించి తన నిమిత్తమును తన యింటివారి నిమిత్తమును ప్రాయశ్చిత్తము చేసి [7]ఆ రెండు మేకపిల్లలను తీసికొని**

**వచ్చి, ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునొద్ద యెహోవా సన్నిధిని వాటిని ఉంచవలెను. [8]అప్పుడు అహరోను యెహోవా పేరట ఒక చీటిని, విడిచిపెట్టే మేక పేరట ఒక చీటిని ఆ రెండు మేకలమీద రెండు చీట్లను వేయవలెను. [9]ఏ మేకమీద యెహోవాపేరట చీటి పడునో, ఆ మేకను అహరోను తీసికొని వచ్చి పాపపరిహారార్థబలిగా అర్పింపవలెను. [10]ఏ మేకమీద విడిచిపెట్టుట అనే చీటి పడునో దానివలన ప్రాయశ్చిత్తము కలుగునట్లు, దానిని అరణ్యములో విడిచిపెట్టుటకై యెహోవా సన్నిధిని దానిని ప్రాణముతోనే ఉంచవలెను.**

**వచనములు 6-10.** అర్పణలు అర్పింపబడినప్పుడు జరుగవలసిన సంగతులను గూర్చి దేవుడు క్షుణ్ణమైన నిర్దేశములను ఇచ్చాడు. అయిదు దశలు ఉన్నాయి. మొదటిగా, ప్రధాన యాజకుడు **తన కొరకు పాపపరిహారార్థబలిగా ఒక కోడెను అర్పించి తన నిమిత్తమును . . . ప్రాయశ్చిత్తము** చేయాలి (16:6). రెండవదిగా, ప్రజల పాపపరిహార్థబలిగా **రెండు మేకలు** అర్పించి వాటిని ప్రత్యక్ష గుడారములోని **యెహోవా సన్నిధిని** ఉంచాలి (16:7). మూడవదిగా, ప్రధాన యాజకుడు **చీట్లు వేసి** ఈ రెండు మేకలలో యేది **యెహోవా** కొరకో మరియు యేది **విడిచిపెట్ట**బడునదో చూడాలి (16:8). నాల్గవదిగా, **యెహోవా కొరకైన మేకను పాపపరిహారార్థబాలిగా** అర్పించాలి (16:9). అయిదవదిగా, వేరొక **మేకను యెహోవా సన్నిధిని దానిని ప్రాణముతోనే ఉంచవలెను**; ఆ తరువాత, **దానివలన ప్రాయశ్చిత్తము కలుగునట్లు**గా దానిని **విడిచిపెట్టు మేకగా అరణ్యములో విడిచిపెట్టాలి** (16:10). ఈ దశలను గూర్చిన అదనపు వివరణలు తరువాత ఇవ్వబడ్డాయి.

## పరిహారమును చేయడం (16:11-28)

ఈ వాక్యము యొక్క ఏకాగ్రత అ దినము యొక్క కార్యముల నుండి ప్రాయశ్చిత్త దినమున బలులను అర్పించుటకు యాజకుడు పాటించవలసిన వాస్తవిక నియమముల వైపు త్రిప్పుతుంది. ఈ అర్పణలను గూర్చిన అత్యంత గమనార్హమైన విషయమేమంటే అవి ప్రధాన యాజకుని పక్షముగా మరియు అతని ఇంటివారి పక్షముగా, అలాగే ప్రజల పక్షమున మరియు ప్రత్యక్ష గుడారము దాని పరికరముల పక్షముగా కూడా చేయవలసిన అర్పణలుగా ఉన్నాయి. ఇవన్నియు కూడా ప్రాయశ్చిత్తము చేయబడాలి, పరిశుభ్రపరచబడాలి మరియు ప్రతిష్ఠపరచబడాలి.

### ప్రధాన యాజకునికి మరియు తన కుటుంబమునకు

### పరిహారము చేయుట (16:11-14)

**[11]అప్పుడు అహరోను పాపపరిహారార్థబలియగు ఆ కోడెను తీసికొని వచ్చి తన నిమిత్తమును తన యింటివారి నిమిత్తమును ప్రాయశ్చిత్తము చేసికొనవలెను. తరువాత అతడు తనకొరకు తానర్పించు పాపపరిహారార్థబలియగు కోడెను వధించి [12]యెహోవా సన్నిధినున్న ధూపపీఠము మీదనుండి ధూపార్తెడు నిప్పులను, తన పిడికెళ్లతో**

**పరిమళధూపచూర్ణమును తీసికొని అడ్డతెరలోపలికి వాటిని తెచ్చి తాను చావకుండునట్లు [13]ఆ ధూపము మేఘమువలె శాసనముల మీదనున్న కరుణాపీఠమును కమ్ముటకు, యెహోవా సన్నిధిని ఆ అగ్నిమీద ఆ ధూప ద్రవ్యమును వేయవలెను. [14]అప్పుడతడు ఆ కోడెరక్తములో కొంచెము తీసికొని తూర్పుప్రక్కను కరుణాపీఠముమీద తన వ్రేలితో ప్రోక్షించి, కరుణాపీఠము ఎదుట తన వ్రేలితో ఆ రక్తములో కొంచెము ఏడుమారులు ప్రోక్షింపవలెను.**

**వచనము 11.** ప్రధాన యాజకుడు **పాపపరిహారార్థబలితో . . . తన నిమిత్తమును తన యింటివారి నిమిత్తమును ప్రాయశ్చిత్తము చేసికొనవలెను.** ఇక్కడి ఆలోచన ఏమంటే పాపముచే మలినపరచబడిన ప్రధాన యాజకుడు దేవుని ప్రజల నిమిత్తము పశ్చాత్తాపమునడుగుటకు దేవుని ముందుకు రాలేదు. కాబట్టి, తన సొంత పాపములు ముందుగా పరిహరింపబడునట్లు చూచుకోవాలి. అప్పుడు మాత్రమే అతడు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆ ప్రజల పశ్చాత్తాపమునకు అవసరమగు బలిని అర్పించగలుగుతాడు.

ప్రధాన యాజకునికి పాపపరిహార్థబలిగా నియమింపబడిన **కోడె**కూడా ఇతర పాపపరిహారార్థబలిని అర్పించు క్రమములోనే, అనగా ఆ కోడెను ఆరాధికుడు ప్రత్యక్ష గుడారములోనికి తెచ్చి అక్కడ యాజకునిచే వధింపబడినట్లుగానే జరిగి ఉంటుంది. ఈ సందర్భములో, ఆరాధికుడు యాజకుడే గనుక అతడే ఆ కోడెను తీసికొనివచ్చి అతడే దానిని వధించి ఉంటాడు.

**వచనములు 12, 13.** ఈ కార్యములో తరువాత ప్రధాన యాజకుడు ధూప**పీఠము మీదనుండి ధూపార్తెడు నిప్పులను, తన పిడికెళ్లతో పరిమళధూపచూర్ణమును** ప్రత్యక్ష గుడారములోనికి తేవాలి. అక్కడ ఆ **ధూపము**ను మరియు ధూపార్తిని ధూపవేదికపై వేయాలి. దీని ఫలితము లోపలి భాగము, అనగా అతిపరిశుద్ధ స్థలము, ఆ ధూపవేదిక నుండి వెలువడే **ధూపము** మేఘమువలే నిండుకొని ఉంటుంది. ఆ **కరుణాపీఠమును** ధూపము కమ్మినప్పుడు మాత్రమే ప్రధాన యాజకుడు అతిపరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించాలి. ధూపము **కరుణాపీఠమును** కమ్ముటకు మునుపే అతడు వెళ్తే, అతడు **చస్తాడు.** సుస్పష్టముగా, ఆ ధూపచూర్ణము నుండి వెలువడే ధూపము దేవుని ప్రసన్నతను కప్పవలసి ఉంది.[8] మరలా, ఏ మనుష్యుడు కూడా దేవుని చూచి బ్రతుకలేడు అనే పరిశుద్ధ గ్రంథపు సత్యాన్ని చదువరికి ఇది జ్ఞాపకము చేస్తుంది.

**వచనము 14.** అతిపరిశుద్ధ స్థలమును ఒకసారి ధూపము కప్పిన తరువాత, ప్రధాన యాజకుడు అందులోనికి ప్రవేశించాలి, అతనితో **ఆ కోడెరక్తములో కొంచెము తీసికొని** వెళ్ళాలి. అప్పుడు అతడు తన **వ్రేలితో** ఆ రక్తమును మందసముపై నున్న **కరుణాపీఠముపై** మరియు గాలిలో కూడా **ఏడుమారులు ప్రోక్షింపవలెను.** ఈ విధముగా చేయుట ద్వారా, అతని నిమిత్తమును మరియు అతని యింటివారి నిమిత్తమును ప్రాయశ్చిత్తము చేసినవాడు అవుతాడు.

**ప్రజలకు మరియు ప్రత్యక్షగుడారమునకు**

**పరిహారము చేయుట (16:15-19)**

**[15]అప్పుడతడు ప్రజలర్పించు పాపపరిహారార్థబలియగు మేకను వధించి అడ్డ తెరలోపలికి దాని రక్తము తెచ్చి ఆ కోడెరక్తముతో చేసినట్లు దీని రక్తముతోను చేసి, కరుణాపీఠము మీదను కరుణాపీఠము ఎదుటను దాని ప్రోక్షింపవలెను. [16]అట్లు అతడు ఇశ్రాయేలీయుల సమస్త పాపములను బట్టియు, అనగా వారి అపవిత్రతను బట్టియు, వారి అతిక్రమములనుబట్టియు పరిశుద్ధ స్థలమునకు ప్రాయశ్చిత్తము చేయవలెను. ప్రత్యక్షపు గుడారము వారిమధ్య ఉండుట వలన వారి అపవిత్రతను బట్టి అది అపవిత్రమగుచుండును గనుక అతడు దానికి ప్రాయశ్చిత్తము చేయవలెను. [17]పరిశుద్ధస్థలములో ప్రాయశ్చిత్తము చేయుటకు అతడు లోపలికి పోవునప్పుడు అతడు తన నిమిత్తమును తన యింటి వారి నిమిత్తమును ఇశ్రాయేలీయుల సమస్త సమాజము నిమిత్తమును ప్రాయశ్చిత్తముచేసి బయటికి వచ్చువరకు ఏ మనుష్యుడును ప్రత్యక్షపు గుడారములో ఉండరాదు. [18]మరియు అతడు యెహోవా సన్నిధినున్న బలిపీఠము నొద్దకు పోయి దానికి ప్రాయశ్చిత్తము చేయవలెను. అతడు ఆ కోడెరక్తములో కొంచెమును ఆ మేకరక్తములో కొంచెమును తీసికొని బలిపీఠపు కొమ్ములమీద చమిరి [19]యేడుమారులు తన ప్రేలితో ఆ రక్తములో కొంచెము దానిమీద ప్రోక్షించి దాని పవిత్ర పరచి ఇశ్రాయేలీయుల అపవిత్రతను పోగొట్టి దానిని పరిశుద్ధపరచవలెను.**

తన కొరకు పాపపరిహారార్థబలిని చేసుకొనిన తరువాత, ప్రజల నిమిత్తమును మరియు ప్రత్యక్ష గుడారము కొరకును ప్రధాన యాజకుడు పాపపరిహారార్థబలిని అర్పించాలి.[9]

**వచనము 15.** కోడె యొక్క రక్తమును ప్రోక్షించిన తరువాత, ప్రధాన యాజకుడు ప్రత్యక్షగుడారము నుండి బయటకు వచ్చి అప్పుడు **ప్రజలర్పించు పాపపరిహారార్థబలియగు మేకను** వధిస్తాడు. రెండు మేకలు ఇవ్వబడినవి; వాటిలో ఏది "యెహోవా కొరకైనదో" (16:9) ఏది "విడిచిపెట్టునదో" (16:10) చీటిలు వేయడం ద్వారా నిర్ణయించబడేది. "యెహోవా కొరకైన" మేక ఇక్కడ పాపపరిహారార్థ బలిగా అయినందున "ప్రజల కొరకు" ఇవ్వబడినట్లుగా చూస్తాము. **కోడె రక్తము**ను అర్పించిన విషయములో పాటించిన అదే క్రమమును అనుసరించి ప్రధాన యాజకుడు మరొకసారి అతిపరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించి, అక్కడ ఆ మేక రక్తమును ప్రజల నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకు **కరుణాపీఠము మీదను . . . ఎదుటను దానిని** ప్రోక్షించాలి (16:17 చూడండి).

ఇశ్రాయేలు యొక్క పాపములు రెండు విధాలుగా పరిగణించబడ్డాయి - అర్పించబడిన మేక ద్వారా మరియు అరణ్యములోనికి విడిచిపెట్టబడిన మేక ద్వారా. ఇది కొంచెం పునరావృతముగా అనిపించవచ్చు. ఇశ్రాయేలు యొక్క పాపమును తొలగించుటకు ఒక మేక సరిపడి ఉండేది కాదా? ఈ ప్రశ్నకు Andrew H. Trotter, Jr. అను రచయిత ఈ విధంగా స్పందించాడు:

ఈ బలుల యొక్క సాదృశ్యక అర్థము ఎంతటి వివరణాత్మకముగా ఇవ్వబడినది

అంటే పాపమును దేవుడు చూచు విధానమును గూర్చి మనము ఏమైతే అర్థము చేసుకోవాలని దేవుడు ఉద్దేశించినట్లుగా అనిపిస్తున్నాడో వాటన్నిటిని చూపుటకు మూడు వివిధమైన కార్యములు అవసరమైయున్నవి. మొదటి మేక యొక్క బలిపూర్వక చావు వలన పాపము అనే అతిక్రమణ మరణము అనే దండనను తెస్తుంది అని అర్థం కావాలి (యెహె. 18:4). రెండవ మేక తలపై పాపములను మోపి దానిని అరణ్యములోనికి పంపడం అంటే "పడమటికి తూర్పు ఎంత దూరమో" (కీర్తన 103:12) ఒక వ్యక్తి నుండి మరియు సమాజము నుండి పాపము అంత దూరముగా పంపబడుతుంది అని తెలుపుతుంది. దహింపబడులాగున బలిని దహించడం వలన పాపముపై దేవుని శక్తి, అనగా ఆ పాపము సదరు వ్యక్తిని ఇకమీదట ప్రభావితము చేయకుండునంత వరకు సమూలముగా నాశనము చేయునంత శక్తి దేవునికున్నదని తెలుపుతుంది.[10]

**వచనము 16.** మేక యొక్క రక్తము **పరిశుద్ధ స్థలమునకు కూడా ప్రాయశ్చిత్తము** చేస్తుంది అని వాక్యము చెప్తుంది. ఇశ్రాయేలీయుల యొక్క **సమస్త పాపములను బట్టియు**, అనగా వారి **అపవిత్రతను బట్టియు**, **వారి అతిక్రమములనుబట్టియు** ఇది అవసరమైయుంది. ఈ బలిని అర్పించి దాని రక్తమును ఆజ్ఞాపించబడిన విధముగా ప్రోక్షించుట ద్వారా, యాజకుడు **ప్రత్యక్ష గుడారమును**, దేవుని నివాసమును పవిత్రపరచుచున్నాడు. కేవలము అది ప్రజల మధ్యన ఉండుట వలననే దేవుని నివాస స్థలము **వారి అపవిత్రత** వలన అది చుట్టబడి మలినపరచబడుతుంది.

ఒక కుష్ఠురోగి యొక్క అపవిత్రత మరియు అపరిశుద్ధత తనకున్న అసాధారణ స్రావము వలన వేరొకరిని అపవిత్రపరచి ఆ అపవిత్రత వాడు ముట్టు వస్తువులన్నిటికి సంక్రమించునట్లుగానే, ప్రజల యొక్క పాపములు (మొత్తము) ప్రత్యక్షగుడారమునకు సంక్రమించేవి, దాని చుట్టూ జీవిస్తూ దానిలో ఆరాధించుచుండగా దానిని "ముట్టుకొనుట" ద్వారా ఇది జరిగేది. ప్రజల నిమిత్తము పాపపరిహారార్థబలి వారికి ప్రాయశ్చిత్తమును చేసినప్పుడు, వారి పాపములు క్షమింపబడేవి; మరియు అది జరిగినప్పుడు, దేవుడు నివసించే ఆ మందిరము నుండి అపవిత్రత అనే చీకటి ఎత్తబడేది.

**వచనము 17.** ఈ సమాచారమునకు అదనపు మాటలు కూడా జతపరచబడ్డాయి. "పరిశుద్ధ స్థలము"లోనికి ప్రధాన యాజకుడు వెళ్ళవలసి ఉంది అని దేవుడు ఇప్పటికే 16:2లో చెప్పాడు. ఇది అతిపరిశుద్ధ స్థలమును సూచించింది, ఎందుకంటే ఆ వచనములో "అడ్డతెర లోపల" అనే మాటలు ఉన్నాయి. ప్రధాన యాజకుడు **తన నిమిత్తమును తన యింటి వారి నిమిత్తమును ఇశ్రాయేలీయుల సమస్త సమాజము నిమిత్తమును ప్రాయశ్చిత్తముచేసి రావాలి** (16:6, 11, 15, 16 చూడండి). 16:17లో, ప్రధాన యాజకుడు **పరిశుద్ధ స్థలము**లోనికి ఒంటరిగానే వెళ్లాలని దేవుడు చెప్పాడు, మరియొకసారి దేవుడు నివసించే స్థలము యొక్క పరిశుద్ధతను ఇది ఉద్ఘాటిస్తుంది. దేవుని సన్నిధిలోనికి ఒకనికి మాత్రమే అనుమతి ఇవ్వబడినది, మరియు అతడు కూడా ప్రజల పాపములకు ప్రాయశ్చిత్తమును చేయునిమిత్తము కేవలము సంవత్సరములో ఒకసారి మాత్రమే ప్రవేశింపగలడు (దీనిని చదువరి 16:34లో తరువాత చదవచ్చు).

**వచనములు 18, 19.** మేక యొక్క రక్తమును ప్రోక్షించే పనిని ప్రధాన యాజకుడు ముగించిన తరువాత, తడు ఆ అతిపరిశుద్ధ స్థలము నుండి బయటకు వచ్చి **యెహోవా**

**సన్నిధినున్న బలిపీఠము** నొద్దకు పోయి **దానికి ప్రాయశ్చిత్తము చేయాలి**. ఈ "బలిపీఠము" ధూపవేదికనో లేదా వరణములో ఉన్న దహనబలిపీఠమో ఇంకను వాదించబడుతూనే ఉంది; ఈ రెండు కూడా "యెహోవా సన్నిధినున్న"వి గానే చెప్పవచ్చు. ఇక్కడ ప్రస్తావించబడిన బలిపీఠము దహనబలుల నిమిత్తము ఉంచబడినదిగా ఉండే అవకాశాములే ఎక్కువ. ఇట్లుండగా, ధూపవేదిక ప్రత్యక్ష గుడారము లోపలే ఉండినది, మరియు ప్రత్యక్ష గుడారమునకు చేసిన ప్రాయశ్చిత్తములో భాగముగా ఈ ధూపవేదికకు కూడా ప్రాయశ్చిత్తము చేసే ఉంటారు.

ఇక్కడి ప్రస్తావన యే బలిపీఠమును గురించినదైనా సరే, **కోడె** మరియు **మేక** నుండి తీసిన **రక్తమును బలిపీఠపు కొమ్ములమీద** చమరాలి. ఇంకా, ఇశ్రాయేలు ప్రజల యొక్క **అపవిత్రత** పోగొట్టి దానిని **పవిత్రపరచి** మరియు **పరిశుద్ధపరచుటకు** దానిపై ఆ రక్తమును **యేడుమారులు** ప్రోక్షించాలి. మరలా, బలిపీఠము పాపభరితమైన ప్రజలకు దగ్గరలో ఉండడం, అలాగే మునుపటి నెలలలో అనేక పాపముల ప్రాయశ్చిత్తము కొరకు అది ఉపయోగించబడి ఉన్నదనే సత్యము అన్నీ కూడా ఇశ్రాయేలు యొక పాపము వలన అది మలినపరచబడి అపవిత్రమైయుంటుంది అనే అర్థమును ఇస్తున్నాయి.

## విడిచిపెట్టే మేక యొక్క ఆచారము:

## దేశము యొక్క పాపమును తొలగించుట (16:20-22)

**20అతడు పరిశుద్ధస్థలమునకును ప్రత్యక్షపు గుడారమునకును బలిపీఠమునకును ప్రాయశ్చిత్తము చేసి చాలించిన తరువాత ఆ సజీవమైన మేకను దగ్గరకు తీసికొని రావలెను. 21అప్పుడు అహరోను సజీవమైన ఆ మేక తలమీద తన రెండు చేతులు ఉంచి, ఇశ్రాయేలీయుల పాపములన్నియు, అనగా వారి దోషములన్నియు వారి అతిక్రమములన్నియు దానిమీద ఒప్పుకొని, ఆ మేక తలమీద వాటిని మోపి, తగిన మనుష్యునిచేత అరణ్యములోనికి దాని పంపవలెను. 22ఆ మేక వారి దోషములన్నిటిని ఎడారి దేశమునకు భరించి పోవును. అతడు అరణ్యములో ఆ మేకను విడిచిపెట్టవలెను.**

ఆ దినము యొక్క కార్యముల ముగింపు ఆ జనము యొక్క పాపములను సజీవమైన మేక, "విడిచిపెట్టబడే మేక"పై తమ పాపములను ఉంచడం, మరియు దానిని అరణ్యములోనికి విడిచిపెట్టబడడముతో వస్తుంది.

**వచనము 20.** ఈ వరుసలో ఇటీవల పేర్కొనబడిన అన్ని బలులను సూచిస్తూ ఈ పేరా ప్రారంభమవుతుంది. 15వ వచనము మొదలుకొని 17 వరకు **పరిశుద్ధ స్థలము** మరియు **ప్రత్యక్షపు గుడారము** కొరకు చేయబడిన ప్రాయశ్చిత్తమును గూర్చి వివరించబడినది; 18 మరియు 19 వచనాలు **బలిపీఠమును** గూర్చిన ప్రాయశ్చిత్తము గూర్చి తెలుపుతుంది. ప్రాయశ్చిత్తము చేయవలసిన ఆచారాలు ప్రధాన యాజకుడు ముగించుకొనిన తరువాత, **సజీవమైన మేకను** అర్పించవలెను. **అర్పించవలెను** అను పదము ఉపయోగించినప్పటికీ, "సజీవమైన మేక" సజీవముగానే ఉంటుంది; అది వధింపకుండానే పంపివేయబడును.

**వచనములు 21, 22.** ఈ అర్పణ యొక్క కీలకమైన చర్య తరువాత

వివరించబడినది: మేక **తలమీద** ప్రధాన యాజకుడు **తన రెండు చేతులునుంచవలెను** మరియు **ఇశ్రాయేలీయుల యొక్క పాపములను దోషములను** మరియు **అతిక్రమములన్నియు దానిమీద ఒప్పుకొనవలెను.** అప్పుడు అతడు ఆ విధంగా ఆ పాపమును మేకమీద పెట్టును. అప్పుడు ఇశ్రాయేలీయుల పాపములన్నిటిని మోసికొనియున్న **మేక**, ఆ పని కొరకు ఎంపిక చేయబడిన **తగిన మనుష్యుని** చేత **అరణ్యములోకి** దానిని పంపవలెను. **అరణ్యములో** ఆ మేకను విడిచిపెట్టినప్పుడు **ఆ మేక వారి దోషములన్నిటిని భరించిపోవును.**

ఈ మేకయే 8 మరియు 10 వచనాలలో "బాధ్యత వహించిన మేకపిల్లగా" పిలువబడినది. "విడిచిపెట్టబడిన మేకగా" అనువదించబడిన హెబ్రీ పదము עֲזָאזֵל *(అజాజెల్)*, దీనికి "పూర్తిగా తొలగించు" అని అర్థము.[11] ఈ పదమును గూర్చి అనేక వివరణలు సాధ్యమే.[12] తొలి అనువాదములు "విడిచిపెట్టబడిన మేక"[13] అను పదమునకు ఒక తప్పుచేయని కొందరు ఇతరులు నింద మరియు శిక్షను పొందుట అను ఆలోచనను సూచిస్తూ సమాంతరమైన పదమును ఉపయోగించారు. ఇశ్రాయేలు యొక్క పాపములు తొలగిపోయి మరియు ఆ తప్పుచేయని మేక మీద మోపబడతాయి, తరువాత అది వారి పాపముల నిమిత్తము దోషిగా తీర్చబడి మరియు వారి నేరానికి శిక్షించబడుతుంది.[14]

మరొక వివరణ ప్రకారము ఈ పదము ఒక సరియైన పేరు, "అజాజెల్," అనునది అరణ్యములో ఒక దయ్యమును సూచిస్తుంది (లేదా దయ్యములకు అధిపతి).[15] ఈ సందర్భములో, ప్రజలు చేసిన పాపములు ఎక్కడనుండి వచ్చాయో అక్కడికి ఈ మేక తిరిగి తీసుకొనిపోతుంది అని గ్రహించవచ్చు.[16] ఈ ఆలోచన సరైనదికాకపోవచ్చు, ఎందుకంటే దాదాపు నిజమైన దేవునికి సమానమైన శక్తి మరియు వాస్తవికతను ఇది ఒక దయ్యానికి ఆపాదిస్తుంది. పెంటాటుక్ అటువంటి ప్రముఖ ఉనికిని ఏ దయ్యానికి మంజూరు చేయలేదు అనేది అరుదు.

మరొక వివరణ ఏమనగా అజాజెల్ అను పదము నాశనకరమైన స్థలమును సూచిస్తుంది ("ఎత్తైన కొండ చరియ"; NEB). ప్రజల పాపాలను మోసుకొనుచు, మేకను దాని విధ్వంసకి పంపుటయే దీనియొక్క భావన. తరువాత యూదుల ఆచారంలో, అరణ్యములో మేకను విడిచిపెట్టేవారుకారు, ఒక కొండ మీద నుండి త్రోసివేయబడి అది చంపబడేది.[17] Gordon J. Wenham ఇదే విధమైన ఆలోచనను సూచించారు, మేక పంపివేయబడిన "అరణ్యము" అనునది "కత్తిరించబడిన భూమి," అనగా ఆ మేక "దాని ప్రాణమును" తెంపివేయు ప్రదేశమునకు కొనిపోబడినది"[18] అని అతడు వ్రాసెను.

అజాజెల్ అను పదమును గూర్చి ప్రత్యేకమైన అర్థము కొరకు ఒకడు ఏ విధమైన ముగింపునకు వచ్చినప్పటికీ, వేడుక యొక్క అర్థం స్పష్టముగా ఉన్నది: ఇశ్రాయేలీయుల యొక్క పాపములు పూర్తిగా తొలగించబడినాయి. ప్రాయశ్చిత్త దినము అనునది ప్రధాన యాజకుని ప్రాయశ్చిత్తమునకు, ప్రజల యొక్క ప్రాయశ్చిత్తమునకు, ప్రత్యక్షపు గుడారము యొక్క ప్రాయశ్చిత్తమునకు, బలిపీఠము యొక్క ప్రాయశ్చిత్తమునకు, మరియు ఆవరణములో నుండి పాపపు అపరాధము తొలగించబడుటకు దారి తీసింది.

**బలులను ముగించుట:**

**దహనబలి మరియు పాప పరిహారార్థ బలి (16:23-28)**

**[23]అప్పుడు అహరోను ప్రత్యక్షపు గుడారము లోనికి వచ్చి, తాను పరిశుద్ధస్థలములోనికి వెళ్లినప్పుడు తాను వేసికొనిన నారబట్టలను తీసి అక్కడ వాటిని ఉంచి [24]పరిశుద్ధ స్థలములో దేహమును నీళ్లతో కడుగుకొని బట్టలు తిరిగి ధరించుకొని బయటికి వచ్చి తనకొరకు దహనబలిని ప్రజలకొరకు దహనబలిని అర్పించి, తన నిమిత్తమును ప్రజల నిమిత్తమును ప్రాయశ్చిత్తము చేయవలెను [25]పాప పరిహారార్థబలి పశువుయొక్క క్రొవ్వును బలిపీఠముమీద దహింపవలెను [26]విడిచిపెట్టే మేకను వదలినవాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో దేహము కడుగుకొని తరువాత పాళెములోనికి రావలెను. [27]పరిశుద్ధస్థలములో ప్రాయశ్చిత్తము చేయుటకు వేటి రక్తము దాని లోపలికి తేబడెనో పాపపరిహారార్థ బలియగు ఆ కోడెను ఆ మేకను ఒకడు పాళెము వెలుపలికి తీసికొని పోవలెను. వాటి చర్మములను వాటి మాంసమును వాటి మలమును అగ్నితో కాల్చివేయవలెను. [28]వాటిని కాల్చివేసినవాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో దేహము కడుగుకొని తరువాత పాళెము లోనికి రావలెను.**

ప్రాయశ్చిత్త దినము యొక్క ఆచారాలు సాధారణ పద్ధతిలో అర్పించబడే బలులతో ముగిసాయి. ప్రాయశ్చిత్త దినమున అవసరమైన ప్రత్యేక అర్పణలు చేసిన తరువాత, సాధారణంగా జరిగే సమాజపు ఆరాధనతో సంబంధం కలిగియున్న అర్పణల: దహనబలులు మరియు "పాపపరిహారార్థబాలి యొక్క కొవ్వు" ద్వారా ఆ రోజు యొక్క ఆచారాలు పూర్తయ్యాయి. ప్రధాన యాజకుని యొక్క "దహనబలి" ఏమనగా పొట్టేలు (16:3), మరియు ప్రజల యొక్క "దహనబలి" మరియొక పొట్టేలు (16:5).

**వచనములు 23-25.** ప్రధాన యాజకుడు ఈ సాధారణ బలులు అర్పించకముందు, తాను **తన బట్టలు** మరలా మార్చుకొనవలసిన అవసరమున్నది. అతడు **ప్రత్యక్షపు గుడారములోకి** వచ్చి తాను **పరిశుద్ధస్థలములోనికి** (అతి పరిశుద్ధస్థలము[19]) ప్రవేశించుటకు తాను వేసుకొనిన **నార బట్టలను తీసివేయవలెను.** మరియు, **పరిశుద్ధస్థలములో తన దేహమును . . . కడుగుకొనవలెను**, బహుశా "అది గుడారపు ఆవరణము యొక్క ప్రత్యేకముగా ఉన్న స్థలములో అయ్యుండొచ్చు."[20] అప్పుడు అతడు మరలా ప్రధాన యాజకుని యొక్క విపులమైన దుస్తులను వేసుకొనవలెను. దుస్తులను మార్చుట అనునది ప్రాయశ్చిత్త దినం యొక్క ప్రత్యేక కార్యక్రమాల ప్రారంభమును మరియు ముగింపును సూచిస్తుంది. ప్రధాన యాజకుడు దీనిని వేడుక ప్రారంభించక ముందు (16:4) మరియు వేడుక ముగిసిన తరువాత చేయుట (16:23, 24) అనునది ఇతర పవిత్ర దినముల నుండి ఈ దినమును వేరు చేసిన సంఘటనల కొరకు "బూకెండ్స్" గా పనిచేస్తుంది.

అతడు బట్టలు మార్చుకొనిన తరువాత, ప్రధాన యాజకుడు బలులను అర్పించవలెను: తనకొరకు మరియు ప్రజలకొరకు ఒక **దహనబలిని** అర్పించి, **ప్రాయశ్చిత్తము చేయవలెను.** బలులు అనునవి ప్రధాన యాజకుని యొక్క "పాపపరిహారార్థబలియైన" ఒక కోడెదూడతో (16:3) కూడియున్న పాపపరిహారార్థబలి

యొక్క కొవ్వును మరియు ఒక మేకను కూడా కలిగియున్నవి. ఈ మేక అనునది "యెహోవా కొరకు" మరియు "ప్రజల కొరకు" "పాపపరిహారార్థబలిగా" అర్పించబడినది (16:9, 15). పాపపరిహారార్థబలిగా అర్పించబడిన రెండు పశువులు అప్పటికే వధించబడును; ఇప్పుడు, బలుల యొక్క క్రొవ్వునకు సంబంధించిన సూచనల ప్రకారము, ఆ దినమునకు బలులు ముగియులాగున, **క్రొవ్వును బలిపీఠము** మీద దహింపవలెను.

పాపపరిహారార్థబలి యొక్క క్రొవ్వును అర్పించుట అనునది ఆవరణము నుండి పాపము తుడిచిపేయబడిన వేడుకను ముగించుటకు రూపొందించబడినది. దహనబలి అనునది ఆయన ఒక్క పునరుద్ధరించబడిన ప్రజలపై దేవుని ఆశీర్వాదాన్ని కోరుట ద్వారా ప్రాయశ్చిత్తాన్ని అందించింది, మరియు అది ఆయన యొక్క క్షమాపణ కొరకు ఆయనకు వారి కృతజ్ఞతను వ్యక్తం చేసినది. అదే సమయములో, అది ఆయనకు వారి పునర్నిబద్ధతను - రాబోయే సంవత్సరంలో వారి మొత్తమును ఆయనకు ఇవ్వాలి అనే ప్రతిజ్ఞను సూచిస్తుంది.

**వచనములు 26-28.** పాపము మరియు మాలిన్యములు ఆ రోజున నిర్వహించబడుతున్న పాళెమును కలుషితం చేయలేదని నిర్ధారించుటకు ఏమి చేయవలెను అను వివరణలతో ఆ దినమునకైన నిబంధనలు ముగించబడును. ఒక విధమైన పవిత్రపరచే పని కొరకు ఈ నిబంధనలు అందించబడినాయి. మొదటిగా, విడిచిపెట్టే మేకను అరణ్యములో వదిలిన వ్యక్తి **తన బట్టలు ఉదుకుకొని నీళ్ళతో దేహమును కడుగుకొనవలెను**; దీని తరువాత, అతడు **పాళెములోనికి** రావలెను (16:26). ఇశ్రాయేలీయుల పాపాలను ప్రతీకాత్మకంగా తీసుకున్న మేకతో అతడు ఉండుట అనునది ఆచారపరంగా తనని అపవిత్రపరచినది; ఆ అపవిత్రతను వ్యాప్తి చేయకుండా ఉండుటకు అతడు కడగబడాలి. రెండవదిగా, **పాపపరిహారార్థబలిగా** ఉపయోగించబడిన **కోడెదూడ** మరియు **మేక** యొక్క దేహములు పూర్తిగా దహించబడవలెను (16:27). ఎందుకనగా జనాంగమునుండి మరియు గుడారము నుండి పాపమును ప్రక్షాళించడానికి వాటి రక్తాన్ని ఉపయోగించబడినప్పటి నుండి వాటి శరీరం కలుషితమైనది. అందువలన, కాలుష్య వ్యాప్తిని తొలగించుటకు వాటి దేహము నాశనం చేయవలసి వచ్చినది. మూడవదిగా, ఆ జంతువుల యొక్క దేహమును కాల్చిన వ్యక్తి అవి చేయుట ద్వారా కలుషితమగును; అతడు కూడా **తన బట్టలు ఉదుకుకొని నీళ్ళతో దేహమును కడుగుకొనవలెను**. ఆ తరువాత వాడు మరలా **పాళెములోనికి** రావలెను (16:28).

## నిత్యమైన కట్టడను చేయుట (16:29-34)

**29ఇది మీకు నిత్యమైన కట్టడ. స్వదేశులుగాని మీ మధ్యనుండు పరదేశులుగాని మీరందరు ఏడవనెల పదియవ నాడు ఏ పనియైనను చేయక మిమ్మును మీరు దుఃఖపరచు కొనవలెను. 30ఏలయనగా మీరు యెహోవా సన్నిధిని మీ సమస్త పాపములనుండి పవిత్రులగునట్లు ఆ దినమున మిమ్ము పవిత్రపరచు నట్లు మీ నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయబడెను 31అది మీకు మహా విశ్రాంతి దినము. మిమ్మును**

**మీరు దుఃఖపరచుకొనవలెను; ఇది నిత్యమైన కట్టడ. [32]ఎవరు తన తండ్రికి మారుగా యాజకుడగుటకై అభిషేకముపొంది తన్ను ప్రతిష్ఠించుకొనునో ఆ యాజకుడు ప్రాయశ్చిత్తము చేసికొని నారవస్త్రములైన ప్రతిష్ఠిత వస్త్రములను ధరించుకొనవలెను. [33]మరియు అతడు అతి పరిశుద్ధముగానున్న మందిరమునకును ప్రత్యక్షపు గుడారమునకును బలిపీఠమునకును ప్రాయశ్చిత్తము చేయవలెను. మరియు అతడు యాజకుల నిమిత్తమును సమాజము నిమిత్తమును ప్రాయశ్చిత్తము చేయవలెను. [34]సంవత్సరమునకు ఒకసారి ఇశ్రాయేలీయుల సమస్త పాపములనుబట్టి వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకు ఇది మీకు నిత్యమైన కట్టడ. యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు అతడు చేసెను.**

ఇది ఏటా ఆచరింపవలసినదని ఆజ్ఞాపిస్తూ ప్రాయశ్చిత్త దినమును గూర్చిన నిబంధనలు యెహోవా ముగించెను. ప్రతి యొక్క ఇశ్రాయేలీయుడు ఆ దినమును ఎలా ఆచరించాలో కూడా ఆయన పేర్కొన్నాడు.

**వచనములు 29-34.** పైన వివరించబడిన దినము యొక్క నిరంతరం పాటించవలసిన వివవరణలను అందించుటయే చివరి పేరా యొక్క ఉద్దేశము. ఈ ప్రత్యేకమైన దినమును గూర్చి ఈ వచనములు నాలుగు సత్యాలను వెల్లడి చేస్తున్నాయి.

*ఇది నిత్యము ఆచరింపబడాలి* (16:29, 31, 34). ప్రాయశ్చిత్త దినము యొక్క ఆచారము అనునది **నిత్యమైన కట్టడ** అని వాక్యభాగము మరలా మరలా చెప్పుచున్నది. అది ఆ సమయము నుండి ఉందని నిశ్చయించుకొనుటకు, దేవుడు దాని కొరకు సమయమును వెచ్చించాడు: [ఏడవ] **మాసము యొక్క పదవ దినము**, పస్కా అయిన ఆరు నెలల తరువాత.[21]

*అది విశ్రాంతి మరియు ఒకడు తననుతాను దు:ఖపరచుకొనే దినము* (16:29-31). ప్రజలచే ఆనందించబడిన గంభీరమైన విశ్రాంతి అనునది ఆ దినము యొక్క అర్థముపై ఆలోచించుటకు వారికి సమయమును కలుగజేసినది (23:27, 28 చూడండి). బహుశా దేశం యొక్క పాపం మరియు దేవుని విరుద్ధమైన దయ గురించి ఆలోచించాలని వారు ప్రోత్సహించబడి యుండవచ్చు. మీ ప్రాణమును దుఃఖపరచుకొనుడి అను ఆజ్ఞ సాధారణంగా ఉపవాసమునకు సూచనగా అర్థంచేసుకొనవచ్చు (అపొ. 27:9 చూడండి),[22] మరియు మోషే ధర్మశాస్త్రంలో ఉపవాసమునకు అవసరమైన ఏకైక ఆదేశముగా భావించబడినది.[23] ఉపవాసమునకు అదనముగా, ఒకడు తననుతాను "దుఃఖపరచుకొనుట" అనునది ఒప్పుకోలు మరియు ప్రార్థనకు సమయము అని కూడా చేరి ఉండవచ్చు (దాని. 8:3, 4 చూడండి).[24]

*ప్రధాన యాజకునిగా ఉండుట అను బాధ్యత అనేది కొనసాగుతుంది* (16:32, 33). ప్రాయశ్చిత్తార్థ దినమందు "అహరోను" అమీ చేయాలో అనుదానిని గూర్చి ఈ నియమాలు వెల్లడి చేసినప్పటికీ (16:2), ఆ దినమున ప్రధాన **యజకుని** యొక్క బాధ్యతలు ఒక తరము నుండి తరువాత తరముకు మారతాయని దేవుడు పేర్కొనెను (ప్రధాన యాజకుని నుండి అతని కుమారునికి, మరియు తన కుమారుని నుండి తన కుమారునికి మరియు అలా). దాని ఫలితముగా, ఆ దినమున కార్యక్రమము నిర్వహించుటకు ప్రధాన యాజకుడు ఎల్లప్పుడూ ఉండును. యెహోవా మోషేతో

మరియు అహరోనుతో మాట్లాడిన సమయములో ఇయ్యబడిన సూచనలు ఖచ్చితముగా రాబోయే సంవత్సరాలలో అనుసరింపవలెను.

*అది పాపాలకు ప్రాయశ్చిత్తాన్ని సాధించిన దినము* (16:32-34). ఈ వచనాలలో **ప్రాయశ్చిత్తము** అనుదానిపై ఉన్న వక్కాణము ఆ దినము “ప్రాయశ్చిత్తార్ధదినముగా” ఎందుకు పిలువబడెను అనుదానిని గూర్చి వివరిస్తుంది. ఈ పేరాలో చెప్పబడిన “ప్రాయశ్చిత్తము” అనునది ఇశ్రాయేలీయుల పాప క్షమాపణ మరియు పరిశుద్ధ గుడారము, దాని విషయాలు, బలిపీఠము యొక్క ఆచారపరమైన శుద్ధీకరణతో కలుపుకొనియున్నది (16:15-19 చూడండి). పర్యవసానముగా, ఆ దినము ముగింపబడి ప్రాయశ్చిత్తము జరిగినప్పుడు, క్షమించబడిన ప్రజల యొక్క సంతోష దినముగా ఉంటుంది.

దేవుని యొక్క నియమాలు ముగింపబడిన ఈ భాగము తరువాత, మోషే **యెహోవా ఆజ్ఞాపించినట్లుగా** దేవుని ఆజ్ఞలను గైకొన్నాడు అని పాఠకుడు హామీ ఇయ్యబడెను. 16వ అధ్యాయము ఒక చారిత్రక సంఘటనను గూర్చిన ప్రస్తావనతో ప్రారంభమైనది (ఈ నియమాలు ఇచ్చుటకు గల సందర్భముగా ఉన్న పాపము మరియు మరణము); మరియు ఈ నియమాలను అనుసరించుట ద్వారా మరొక చారిత్రక సంఘటనతో ఇది ముగుస్తుంది - ప్రాయశ్చిత్తార్ధ దినమును గూర్చిన ఇశ్రాయేలీయుల యొక్క మొదటి ఆచారం.

## అన్వయము

### క్రైస్తవుని యొక్క “ప్రాయశ్చిత్తార్ధ దినము” (అధ్యా. 16)

ప్రాయశ్చిత్తార్ధ దినము అనునది మోషే ధర్మశాస్త్రములో భాగమై యున్నది, మరియు నేడు మోషే ధర్మశాస్త్రము వర్తించదు. నూతన నిబంధన క్రింద బ్రదుకుచున్న క్రైస్తవునికి “ప్రాయశ్చిత్తార్ధ దినము” కలదా?

రెండువేల సంవత్సరాల క్రితమే మన “ప్రాయశ్చిత్తార్ధ దినము” గొల్గొతా కొండపైన సంభవించినదని ఒకడు చెప్పవచ్చును. అక్కడ దేవుని గొర్రెపిల్లయైన, మన రక్షకుడైన యేసు క్రీస్తు మానవులందరి యొక్క పాపముల కొరకు ప్రాయశ్చిత్తము చేయుటకు మరణించెను. ఆయన పాపపరిహారార్ధబలిగా, మానవులందరి యొక్క పాపములను ఆయనపై మోసుకొని మరణించెను. మన పాపములను తీసివేయుటకు యేసు అది చేసాడని మనం ఆనందించవచ్చు.

మరొక అర్థంలో, నేటి మనుష్యునకు, ప్రతీ దినము “ప్రాయశ్చిత్తార్ధ దినమే” అని మనం చెప్పవచ్చు. “ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము” అని పౌలు వ్రాసెను (2 కొరింథీ. 6:2). “రక్షణ దినము” అనునది దాదాపు “ప్రాయశ్చిత్తార్ధ దినము” లాగానే వినబడుతుంది. అది ఎప్పుడు సంభవించాలి? “ఇప్పుడే”! నేడే! ప్రతిదినము “రక్షణ దినమే” బైబిలు పరంగా, ప్రతిరోజు “ప్రభువు నామమునుబట్టి పిలుచు” ఎవనికైనా రక్షణ అనేది అందుబాటులో ఉంటుంది (రోమా. 10:13). సిలువలో మరణించుట ద్వారా యేసు మన పాపముల కొరకు ప్రాయశ్చిత్తము

చేసిన రోజున, ఎవరైనా రక్షణను అనుభవించే లేదా ప్రాయశ్చిత్తాన్ని అనుభవించే రోజు సాధ్యమయింది.

## ప్రాయశ్చిత్తార్థ దినము మరియు ప్రతిదిన ప్రాయశ్చిత్తము (అధ్యా. 16)

ఒక నమ్మకమైన ఇశ్రాయేలీయుడు తను తప్పు చేసిన ప్రతిసారి తన పాపమునకు బలి అర్పించవలెనని లేవీయకాండములోని నియమాలు స్పష్టము చేస్తున్నాయి. అదనముగా, పాపమునకు బలులు, రోజువారీ, వారాల వారీగా, నెలవారీగా ప్రత్యక్షపు గుడారము యొద్ద అర్పించబడేవి. ఈ అర్పణలు అన్నీ క్రమముగా జరుగుతున్నందున, దేవుని నిర్దేశాలను అనుసరించి ఇశ్రాయేలీయులు వారి పాపాలకు బలి అర్పించినట్లైతే వారు క్షమించబడుదురు అని లేవీయకాండము 4వ అధ్యాయము హామీ ఇచ్చినందున, ఏటేటా "ప్రాయశ్చిత్తార్థ దినము" ఎందుకు అవసరమైయున్నది? ప్రాయశ్చిత్తార్థ దినము జరగక ముందే ప్రజల యొక్క పాపాలు అన్ని తొలగించబడుటలేదా? ఆ ప్రశ్నకు బైబిలు స్పష్టమైన సమాధానము ఇచ్చుటలేదు, కనీసం రెండు సమాధానాలు దానికి సాధ్యమవుతాయి.

సంవత్సర కాలంలో ఏదో విస్మరించబడుతున్న పాపాలు క్షమించబడులాగున ప్రాయశ్చిత్తార్థ దినము ఉద్దేశించబడినదని ఒక ఆలోచన. బహుశా ప్రజలు ఈ పాపాలను గమనించలేకపోయుండొచ్చు లేదా వాటిని మరచిపోయియుండొచ్చు; ఒకవేళ వాటిని వారు పాపాలుగా గుర్తించకపోవచ్చు. ఉదాహరణకు, అపవిత్రత స్థితిలో ఒకడు తెలియకుండానే పరిశుద్ధ స్థలములో ప్రవేశించియుండొచ్చు. అలాంటి పాపములను మరియు ముందుగా బలులు అర్పించబడని పాపములతో వ్యవహరించుటకు ప్రాయశ్చిత్త దినం రూపొందించబడియుండొచ్చు. ఈ ఆలోచన సాధ్యమేనని తెలుస్తుండగా, ప్రాయశ్చిత్తార్థ దినమున క్షమించబడిన పాపముల యొక్క పరిమాణం మరియు విస్తృతి, మరియు క్షమాపణ పొందిన విధానం మరింత సమగ్ర సమాధానం కొరకు వాదిస్తున్నట్లు కనబడుతుంది.

క్రమముగా ఉన్న పాప అర్పణల ద్వారా లభించే ప్రాయశ్చిత్తం ఒక రకమైన క్షమాపణకు దారితీసింది, అయితే ఇది తాత్కాలికమైన షరతులతో కూడిన క్షమాపణ అనునది రెండవ ఆలోచన. ప్రతిదినము అర్పించే బలులు అనునవి వ్యక్తులలో నుండి పాపమును తొలగించుటకు సాధ్యపడియుండొచ్చు కానీ వాటిని తుడిచివేయుటకు కాదు. శుద్ధీకరణచేయు స్థలములో, ప్రత్యక్షపు గుడారములో పాపములు పైకి పోయబడి లేదా నిల్వ చేయబడియుండొచ్చు. అప్పుడు ప్రాయశ్చిత్తార్థ దినమున, ప్రత్యేకమైన ఆచారాలు "నిల్వచేయబడిన పాపాలన్నిటిని" తీసి వాటిని మొత్తముగా తుడిచివేయును.

అతి పరిశుద్ధ స్థలములో ప్రజల కొరకు చేయబడిన పాపపరిహారార్థబలి అనునది ప్రజల పాపం యొక్క అపరాధభావాన్ని దేవుడు క్షమించులాగున దారితీసియుండొచ్చు. అరణ్యములో విడిచిపెట్టబడిన ప్రజలందరి పాపములను దాని తలపై మోసుకొనియున్న సజీవమైన మేక అనునది ఆ అపరాధమునకు ఉన్న శిక్ష కూడా తీసివేయబడెను అనుదానిని సూచిస్తుంది. ఈ రండవ సమాధానం సరైనదైతే, ప్రతిరోజు ప్రాయశ్చిత్తము

అనునది ప్రభావితముగా ఉండుట కొరకు ప్రాయశ్చిత్తార్థ దినము అనునది అవసరమైయున్నది.

## రక్తము ద్వారా శుద్ధిచేయబడుట (అధ్యా. 16)

నేడు మనుష్యులు దూడనుగాని లేదా గొర్రెనుగాని చంపి బలిపీఠము మీద దహించుట మనం చూస్తే, మనం ఏమి అనుకుంటాము? "ఎంత అనాగరికమైనది!" అని మనం ఆశ్చర్యంగా చెబుతాము. అయితే, మోషే కాలములో మరియు దాని తరువాత ఉన్న శతాబ్దాలలో ఇశ్రాయేలీయుల మధ్యలో మనం జీవించినట్లైతే, అలాంటి దృశ్యము మనకు సాధారణంగా ఉండియుంటుంది. మోషే ధర్మశాస్త్రంలో జంతు బలులు ఉన్నాయి. ఆ బలులలో జంతువుల యొక్క రక్తము నిరంతరము చిందింపబడేది. ఎందుకు?

మనం అర్థంచేసుకున్నా లేకపోయినా లేదా మనం వివరించగలిగిన లేకపోయినా, పాతనిబంధన ప్రకారం పాపాలను తొలగించుటకు రక్తాన్ని చిందించుట అనునది అవసరమని బైబిలు ప్రకటిస్తుంది. హెబ్రీ పత్రిక యొక్క రచయిత, ఆ రక్తముతో తడిసిన శతాబ్దాలను అవలోకనం చేస్తూ, మోషే యుగమును గూర్చి చెబుతూ ముగించెను: "మరియు ధర్మశాస్త్ర ప్రకారము సమస్త వస్తువులును రక్తముచేత శుద్ధిచేయబడుననియు, రక్తము చిందింపకుండ పాప క్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును" (హెబ్రీ. 9:22). రక్తము ద్వారా శుద్ధి చేయబడుట యొక్క ప్రాముఖ్యతను గూర్చి లేవీయకాండము 17:11 మాట్లాడుతుంది: "రక్తము దేహమునకు ప్రాణము. మీనిమిత్తము ప్రాయశ్చిత్తము చేయునట్లు బలిపీఠముమీద పోయుటకై దానిని మీకిచ్చితిని. రక్తము దానిలోనున్న ప్రాణమునుబట్టి ప్రాయశ్చిత్తము చేయును."

ఇశ్రాయేలు అనునది బలిపశువుల యొక్క రక్తము ద్వారా శుద్ధి చేయబడిన పరిశుద్ధ జనాంగము. వారి శుద్ధీకరణను మనం పరిశీలిద్దాం మరియు నేడు మనం రక్తము ద్వారా ఎలా శుద్ధిచేయబడినామో పరిశీలిద్దాం.

## ఇశ్రాయేలు రక్తం ద్వారా శుద్ధిచేయబడినది

ఇశ్రాయేలీయులు తరచుగా అర్పించు బలులను మనం పరిశీలిద్దాం మరియు తరువాత ఆ బలుల యొక్క ప్రాముఖ్యతను పరిశీలిద్దాం.

### తరచుగా అర్పించు బలులు

ఇశ్రాయేలు దేశంలో వ్యక్తులు రక్తము ద్వారా వచ్చు శుద్ధీకరణపై ఆధారపడతారు. వారు అనేక రకాల బలులు అర్పిస్తారు, మరియు వాటిలో అన్నీ జంతు రక్తమును కలిగియుండవు. అయితే, వారు పాపాల కొరకు క్షమాపణను కోరినప్పుడు, వారు "అపరాధపరిహారార్థబలులు" లేదా "పాపపరిహారార్థబలులు" అర్పించేవారు. సాధారణంగా, పాపము కొరకైన ఆ బలులు ఒక జంతువు యొక్క రక్తము చిందించుటను కోరేవి (4:27-31 చూడండి). ఒక ఇశ్రాయేలీయుని పాపము తొలగించబడుటకు రక్తము

చిందించుట అనునది ఒక సాధకముగా ఉండెను. పాపము చేయబడిన ఒక ఇశ్రాయేలీయునికి, ఆ పాపము నుండి అతడు క్షమించబడుటకు రక్తపు బలి అర్పించుట అనునది ఒక నియమమైయున్నది.[25]

సమాజం, ఇశ్రాయేలు మొత్తంగా, శుద్ధీకరణ కొరకు రక్తముపై ఆధారపడియున్నది. మరియొక విధంగా చెప్పాలంటే, యెహోవాతో సరైన సంబంధాన్ని కలిగియుండుటకు, ఇశ్రాయేలు జనాంగమంతా యాజకుని ద్వారా, నిరంతర జంతుబలులను అర్పించవలెను. ఇతర అర్పణలతో పాటు, క్రింది చెప్పబడిన పండుగ దినములందు ఒక మగ మేకను పాపపరిహారార్థబలిగా అర్పించవలెనని, ధర్మశాస్త్రం చెప్పుచున్నది:

అమావాస్య పండుగదినమున, నెలనెలకు మొదటిదినమున (సంఖ్యా. 28:11-15);

పస్కా పండుగదినమున, మొదటినెల పదునాలుగవ దినము, మరియు ఆ తరువాత వచ్చు పులియని రొట్టెల పండుగ యొక్క ఏడు దినములలో ప్రతి దినమున (సంఖ్యా. 28:16, 17, 22-24);

ప్రథమఫలముల పండుగదినమున, అదేమనగా, పెంతెకొస్తు లేదా వారాల పండుగదినమున (సంఖ్యా. 28:26, 30);

యూదుల సంవత్సరానికి మొదటి దినముగా చేయబడిన, మరియు చివరికి "రోష్ హాషనా" అని పిలువబడినది "సంవత్సరపు మొదటిలో" లేదా "సంవత్సరపు శిరస్సు" అని దాని అర్థమిచ్చు, బూరల పండుగదినమున, ఏడవనెల మొదటి దినమున (సంఖ్యా. 29:1, 5);

ప్రాయశ్చిత్త దినమున, ఏడవనెల పదియవ దినమున (సంఖ్యా. 29:7, 11);

ఏడవనెల పదిహేనవదినము మొదలుకొని, ఏడు దినముల గుడారాల పండుగలలో ప్రతిదినమున (సంఖ్యా. 29:12, 16, 19, 22, 25, 28, 31, 34, 36).

ఇశ్రాయేలు దేశమంతటికి మొత్తంగా పాపక్షమాపణ దయచేయుటకు ప్రత్యేకముగా రూపించబడిన పండుగయే ప్రాయశ్చిత్త దినము, ఏడవనెల పదియవ దినము. ఈ సందర్భము లేవీయకాండము 16లో వివరించబడినది. ఆ దినమందు, తన స్వంత ప్రాయశ్చిత్తము కొరకు ఎద్దును అర్పించుట మరియు ప్రజల ప్రాయశ్చిత్తము కొరకు మేకను అర్పించుట ద్వారా ఇశ్రాయేలు యొక్క పాపముల కొరకు ప్రధాన యాజకుడు ప్రాయశ్చిత్తము జరిగించును. దహనబలి యొక్క బలిపీఠంపై ఈ జంతువులను దహించును మరియు అతిపరిశుద్ధ స్థలములోనున్న కరుణాపీఠంపై వాటి రక్తమును ప్రోక్షించును (16:6, 11, 14-16). అతడు మరొక మేక మీద కూడా చేతులు ఉంచి దానిని అరణ్యములోనికి తోలివేసేవాడు, మరియు మేక మీద ఉంచిన ప్రజల పాపములను ఈ విధంగా తొలగించేవాడు. (16:21, 22). సజీవంగా ఉన్న మేకను విడిచిపెట్టుట, ఎద్దుతో పాటు వేరే మేక యొక్క మరణం అనువాటిని ఆచారాలు కలిగియున్నప్పటికి, ఇశ్రాయేలు జనాంగము రక్తముచే శుద్ధీకరించబడినారు అనుదానిని వక్కాణిస్తుంది.

నియమము ప్రకారము, ఒకడు ఇశ్రాయేలీయుడు తాను చేసిన పాపము నుండి

క్షమాపణ పొందుటకు రక్తపు బలిని అర్పించుట అవసరమని, ఇక్కడ మనం చూస్తున్నాము. ఇంకా, దేశమంతా, దేవునితో సరైన సంబంధం కలిగియుండుటకు నెలవారిగా, ప్రతినెల మొదటి దినమున పండుగదినమందు, మరియు వార్షికంగా, గొప్ప యూదా పండుగ దినములయందు రక్తపు బలులు అర్పించేవారు. ఇవి పస్కా పండుగ మరియు పులియని రొట్టెల పండుగ, వారాల పండుగ (లేదా పెంతెకొస్తు), బూరధ్వనుల పండుగ, మరియు గుడారాల పండుగతో కూడుకొనియున్నది. అప్పుడు, వార్షిక ప్రాయశ్చిత్త దినమున, ప్రధాన యాజకుడు జంతువుల యొక్క రక్తమును తీసికొని తనకొరకు మరియు ప్రజల అందరి కొరకు ప్రాయశ్చిత్తము చేయుటకు అతిపరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించును. పాతనిబంధన క్రింద ప్రతిదీ రక్తముచే శుద్ధీచేయబడినదని క్రొత్తనిబంధన చెప్పుటలో ఆశ్చర్యపడనక్కరలేదు!

## రక్తపు బలుల యొక్క ప్రాముఖ్యత

వ్యక్తిగతముగా మరియు సమాజముగా క్షమించబడుటకు జంతువుల యొక్క రక్తపు బలి అవసరమని పాతనిబంధన బోధించుచున్నదని ఎవరూ సందేహించనక్కరలేదు. “ఎందుకు?” అనునది ప్రశ్న ఒక వ్యక్తి క్షమించబడుటకు లేదా దేశము శుద్ధీకరించబడుటకు ఒక జంతువు (లేదా జంతువులు) మరణించుట అనునది ఎందుకు అవసరమైయున్నది? లేవీయకాండము 17:11లో ఈ ప్రశ్నకు దేవుని యొక్క జవాబు కనుగొనబడినది: “రక్తము దేహమునకు ప్రాణము. మీనిమిత్తము ప్రాయశ్చిత్తము చేయునట్లు బలిపీఠముమీద పోయుటకై దానిని మీకిచ్చితిని. రక్తము దానిలోనున్న ప్రాణమునుబట్టి ప్రాయశ్చిత్తము చేయును.”

“రక్తము . . . ప్రాణమని,” దేవుడు చెప్పెను. అందువలన, జంతువు చంపబడి రక్తము చిందింపబడినప్పుడు, దాని ప్రాణము దానియొద్దనుండి తీసివేయబడును. ఏమైనప్పటికి, జంతువు నుండి ప్రాణం తీయడం వలన ప్రాణాన్ని మంజూరు చేయడం జరిగినది: ఎవరికి బదులుగా అయితే బలి ఇయ్యబడినదో ఆ వ్యక్తికి (లేదా వ్యక్తులకు) క్షమాపణ, లేదా ప్రాయశ్చిత్తం ఇయ్యబడినది.

జంతువు యొక్క జీవరక్తం చిందించుట అనునది ఒక పాపాత్ముడైన వ్యక్తి జీవం పొందుటకు దారితీసింది. ఎలా? పాపాత్ముడైన వ్యక్తి స్థానంలో జంతువు శిక్షించబడినది (వధించబడినది); మానవాళి యొక్క పాపాలకు అతడు శిక్షను పొందెను. బలి అర్పించుటకు జంతువును తెచ్చిన వ్యక్తి తన పాపాల నిమిత్తము చనిపోవుటకు అర్హుడు, కానీ బదులుగా జంతువు మరణించును. పాపి కొరకు ప్రాయశ్చిత్తము చేయబడును, మరియు తన పాపములు శుద్ధి చేయబడును.

పాపపరిహారార్థబలి ఎలా చేయబడుతుంది అనుదానిని గూర్చి ఒక వివరణ ఈ వ్యాఖ్యానికి రుజువునిస్తుంది. జంతువు వధించబడక ముందు, దానిని తెచ్చిన వ్యక్తి “పాపపరిహారార్థ బలి పశువుయొక్క తలమీద తన చెయ్యి ఉంచి, దహనబలి పశువులను వధించు స్థలమున దానిని వధింపవలెను” (4:29). బలి ఇచ్చే జంతువు యొక్క తలపై తన చేతిని ఉంచుట ద్వారా, పాపాత్ముడైన వ్యక్తి తన పాపాన్ని ఆ జంతువుకు బదిలీ చేయును. దానికి బదిలీ చేయబడిన పాపమూ యొక్క అపరాధము

అప్పుడు ఆ జంతువు వధించబడును. పాపాత్ముడైన వ్యక్తి స్థానంలో అది వధించబడెను!

ఈ విధంగా, పాపాత్ములు పొందవలసిన మరణమును జంతువులు ప్రత్యామ్నాయంగా పొందుట ద్వారా, ఇశ్రాయేలీయులు రక్తముచే శుద్ధీకరణపొందారు. ఇతర వేరే సత్యాలను సూచిస్తున్న వాస్తవము: (1) దేవుడు పాపమును తీవ్రంగా తీసుకొనును; ఆయన ప్రజలు పాపము చేయునప్పుడు ఆయన చాలా బాధపడును. అందువలన, ఆయన పాపులను ఖండించును. (2) పాపము చేయువారు మరణమునకు అర్హులు; పాపమునకు దేవుడు ఆజ్ఞాపించిన శిక్ష మరణం. పాపులు దేవునిచే చంపబడే ప్రమాదంలో ఉన్నారు; వారు ఆయన కోపానికి గురౌతారు. (3) దేవుడు తన ప్రజల యొక్క పాపముల క్షమాపణ కొరకు దయతో సదుపాయమును అందించును. (4) అయినప్పటికీ, ఆ సదుపాయం, ఇంకను పాపము కొరకు ఏదో మరణించాలని కోరుతుంది; జంతువు మరణాలకు ప్రత్యామ్నాయంగా దేనినో అది కోరుతుంది.[26]

## క్రైస్తవులు రక్తముచే పవిత్రపరచబడినారు

క్రొత్తనిబంధన ఏమి బోధిస్తుందో అనుదాని గూర్చి ఎవరికైనా కనీస అవగాహన ఉంటే ఇశ్రాయేలు యొక్క పవిత్రతను గూర్చి ఈ సత్యాలు నిజమైనవని, మన పవిత్రతను గూర్చి గొప్ప స్థాయిలో ఈ వాస్తవాలు నిజమైనవని ఇప్పటికే గుర్తిస్తారు. నేటి క్రైస్తవులు క్రీస్తు యొక్క చిందింపబడిన రక్తము ద్వారా రక్షించబడినారు అనుటకు అనేక క్రొత్తనిబంధన వాక్యభాగాలు కలవు (మత్తయి 26:28; రోమా. 3:24, 25; 5:8, 9; ఎఫెసీ. 1:7; కొలస్సీ. 1:20; 1 పేతురు 1:2, 18, 19; ప్రకటన 7:14 చూడండి).

"క్రీస్తు రక్తము" అను వాక్యమునకు క్రీస్తు మరణము అని అర్థము (17:11 చూడండి). యేసు యొక్క రక్తము ఆయన మరణమందు చిందింపబడినందున, మనం ఆయన రక్తము ద్వారా రక్షించబడితిమి అని చెప్పుట అనునది మనం ఆయన మరణము ద్వారా రక్షించబడితిమి అని చెప్పుటయే, మరియు వైస్ వెర్సా. మన రక్షణ, మన పవిత్రత క్రీస్తు యొక్క మరణము ద్వారా వచ్చినది లేదా శిలువలో ఆయన కార్చిన రక్తము ద్వారా వచ్చినదని క్రొత్తనిబంధన బోధిస్తున్నది.

స్పష్టముగా, మోషే ధర్మశాస్త్రం ప్రకారము ఉన్న ఎద్దు లేదా మేకల బలి అర్పణల కన్నా సిలువలో యేసుక్రీస్తు యొక్క అర్పణ *ఉత్తమమైన బలి.* క్రీస్తు త్యాగం అనేక విధాలుగా ఉన్నతమైనది.

1. ఇది మానవత్వం మరియు దైవత్వం కలిగినవాని అర్పణ: దేవుని కుమారుడైన, యేసుక్రీస్తు. అలాంటి అర్పణ అనునది స్పష్టముగా జంతువుల అర్పణ కన్నా శ్రేష్టమైనది. హెబ్రీయులకు 9:13, 14 ఇలా చెప్పుచున్నది,

> అయితే నేను నీ శత్రువులను నీ పాదములకు పాదపీఠముగా చేయు వరకు నా కుడిపార్శ్వమున కూర్చుండుము అని దూతలలో ఎవనినిగూర్చియైనయెప్పుడైనను చెప్పెనా? వీరందరు రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా?

2. అది ఇష్టప్రకారముగా చేసిన బలి. జంతువులు ఇతరుల పాపముల కొరకు వాటంతట అవి ఉద్దేశపూర్వకముగా బలి అగుటకు ఇష్టపడవు. వాటి జీవితమును ముగించిన కత్తుల నుండి అవి తప్పించుకొన్నట్లైతే, అవి తప్పింపబడేవి. దానికి విరుద్ధంగా, యేసు ఇలా చెప్పెను, "నేను గొఱ్ఱల మంచి కాపరిని . . . గొఱ్ఱలకొరకు నా ప్రాణము పెట్టుచున్నాను . . . ఎవడును నా ప్రాణము తీసికొనడు; నా అంతట నేనే దాని పెట్టుచున్నాను" (యోహాను 10:14-18).[27]

3. అది పాపములేని బలి. బలి అర్పించే జంతువు ఏదైనా సరే లోపము లేకుండా లేదా "నిర్దోషముగా" ఉండవలెను; కానీ నిర్దోషమైన జంతువు యొక్క బలి పాపములేని దేవుని కుమారునితో సరితూగదు. పాపముల కొరకు బలి అర్పించే ప్రధాన యాజకుని వలె, యేసుక్రీస్తు కూడా "పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడును, పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడును. ఆకాశ మండలముకంటె మిక్కిలి హెచ్చయినవాడునై యున్నాడు" (హెబ్రీ. 7:26). బైబిలు చెప్పుచున్నది, మన ప్రధాన యాజకునిచే అర్పించబడిన బలి - అనగా ఆయనే "పాపము లేనివాడుగా" ఉన్నాడు (హెబ్రీ. 4:15).

4. ఇది అందరి కొరకు ఒక్కసారిగా ఉన్న బలి. పాపము కొరకు ఉన్న బలులు అనునవి వెయ్యి సంవత్సరములకు పైగా ప్రతిదినము, నెలవారిగా, వార్షికంగా ఉండేవి. క్రీస్తు సిలువలో ఒక్కసారి మరణించెను. ఆయన యొక్క ఒకేఒక్క అర్పణ అనునది ధర్మశాస్త్రం ప్రకారమున్న వేవేల బలుల కన్నా ఉన్నతమైనది. క్రీస్తు "అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడెను" అని హెబ్రీ పత్రిక చెప్పుచున్నది (హెబ్రీ. 9:28; 9:12; 10:1-3 చూడండి).

5. పాతనిబంధన బలులు చేయలేనంత విధంగా అది పాపములను తొలగించగలదు. క్రొత్తనిబంధన ప్రకారము, ఆ జంతుబలులు ఎన్నటికి పాపాలు తొలగించలేవు. వాటిని అర్పించువానికి అవి "సంపూర్ణసిద్ధి" కలుగజేయవు (హెబ్రీ. 10:1), ఎందుకనగా "ఎడ్లయొక్కయు మేకలయొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము" (హెబ్రీ. 10:4). విరుద్ధంగా, క్రీస్తు యొక్క బలియాగం "పరిశుద్ధపరచబడు వారిని సదాకాలమునకు సంపూర్ణులనుగా చేసియున్నది" (హెబ్రీ. 10:14). జంతుబలులు పాపాలను క్షమించలేవు మరియు క్రీస్తు యొక్క రక్తము దాని చేయగలదు మరియు చేస్తుంది!

జంతుబలులు అర్పించువారు క్షమించబడుదురు అని చెప్పే కొన్ని సాధారణ వాక్యభాగాలకు ఈ సిద్ధాంతం విరుద్ధంగా ఉన్నది (ఉదాహరణకు, 4:20, 26, 31, 35 చూడండి). హెబ్రీ పత్రికలో ఉన్న బోధనలతో ఈ భాగాలను ఎలా సమాధానపరచవచ్చు? పాఠకుడు రెండు సత్యాలను అంగీకరించవలెను. మొదటిగా, లేవీయకాండము చెప్పినట్లు, ఇశ్రాయేలీయులు క్షమించబడినారు. రెండవదిగా, హెబ్రీ పత్రికలో చెప్పబడినట్లు జంతువు యొక్క రక్తములోని శక్తి ద్వారా వారు క్షమించబడలేదు. బదులుగా, "మొదటి నిబంధన కాలములో జరిగిన అపరాధములనుండి విమోచనము కలుగుటకై" (హెబ్రీ. 9:15) అదేవిధంగా క్రొత్తనిబంధన క్రింద జీవించుచున్న వారి యొక్క పాపములు తొలగించుటకై కార్చబడిన క్రీస్తు రక్తములోని శక్తి ద్వారా వారు క్షమించబడినారు.

అందువలన, మోషే కాలములో ప్రజలు పాపము యొక్క అపరాధము వలన వారు

తమంతటతాము మరణించెదరు అనుదానిని గూర్చిన సూచనలను దేవునిచే ఇయ్యబడి వాటికి విధేయులైనప్పుడు, వెయ్యి సంవత్సరాల కన్నా తరువాత చిందింపబడిన క్రీస్తు యొక్క రక్తము ద్వారా వారు క్షమింపబడినారు.[28] భవిష్యత్ ఎరిగిన, దేవునికి, ఒక ఇశ్రాయేలీయుడు జంతుబలి అర్పించినప్పుడు క్రీస్తు రక్తము అప్పటికే కార్చబడినది. అందువలన, క్రీస్తు బలియాగం యొక్క వెలుగులో, జంతుబలిని అర్పించి విధేయత చూపిన ఒక ఇశ్రాయేలీయుని యొక్క పాపములను దేవుడు క్షమించాడు. జంతువు రక్తంలోని సామర్థ్యత వలన దేవుడు అతనిని క్షమించలేదు, కానీ అన్నీ కాలాలకు సరిపోవు మానవాళి యొక్క పాపముల కొరకు మరణించిన యేసుక్రీస్తు ద్వారా అతడు క్షమించబడెను.

రక్తము ద్వారా మన రక్షణ అనునది ఇశ్రాయేలీయులు మొదటిగా రక్తము ద్వారా రక్షించబడినారు మరియు తరువాత రక్తము ద్వారా *నిరంతరం శుద్ధిచేయబడుతూ* ఉన్నారు అనుదానివలెనున్నది. ఇశ్రాయేలీయుల యొక్క తొలి రక్షణలో రక్తము అనునది ఎలా భాగమయినది? ఐగుప్తులో నుండి వారు యెహోవాచే విడిపించబడినప్పుడు వారు దేవుని యొక్క పరిశుద్ధ జనాంగమైరి. ఆ విమోచన అనునది క్రైస్తవుల యొక్క పాపము నుండి రక్షణ అను సమయము వలెనున్నది.[29] వారి విమోచన అనునది పదియవ ఆజ్ఞతో - ప్రథమఫలము మరణించుట అనుదానితో అనుబంధించియున్న గొర్రెపిల్ల యొక్క రక్తము చిందించుట అనుదానితో కూడుకొనియున్నది. ఆ తెగులు సంభవించినప్పుడు, రక్తము చిందించుట ద్వారా ఇశ్రాయేలీయులు మరణము నుండి రక్షించబడిరి. ఒక గొర్రెపిల్లను చంపి దాని రక్తమును ప్రతి ఇంటి మీద పూయవలెనని వారు చెప్పబడిరి. పస్కా పశువును గూర్చి దేవుడు వారికి ఈ సూచనలిచ్చెను: "మీరున్న యిండ్లమీద ఆ రక్తము మీకు గురుతుగా ఉండును. నేను ఆ రక్తమును చూచి మిమ్మును నశింప చేయక దాటిపోయెదను. నేను ఐగుప్తుదేశమును పాడు చేయుచుండగా మిమ్ము సంహరించుటకు తెగులు మీ మీదికి రాదు" (నిర్గమ. 12:13). పదియవ తెగులు వారు అక్కడ నుండి వెళ్ళుటకు ఫరోను ఒప్పింపజేసినందున, రక్తము చిందించుట అనునది ఇశ్రాయేలీయుల రక్షణకు లేదా విమోచనకు సహాయం చేసినది అని చెప్పవచ్చు.

అటుతరువాత వెంటనే, లేవీయకాండము కనుపరచినట్లు, వారి పాపముల నుండి నిరంతరం శుద్ధి చేయబడుటకు యెహోవా వారికి బలియాగముల పద్ధతిని ఇచ్చెను. ధర్మశాస్త్రం ద్వారా ఇయ్యబడిన బలులు దేవుని ప్రజలను రక్షించలేకపోయినవి, ఎందుకనగా వారి రక్షణ అనునది వారు ఐగుప్తు నుండి విడుదల పొందినప్పుడు సంభవించినది. బదులుగా, ఆ బలులు అనునవి వారిని రక్షించబడినవారివలె *వారు ఉండునట్లు* చేసాయి. ఇశ్రాయేలీయులు వారు ఐగుప్తు విడిచిపెట్టినప్పటినుండి వారు అనుభవించిన యెహోవాతో సరైన సంబంధాన్ని గూర్చి హామీ ఇచ్చుటకు అవి ఉద్దేశింపబడినవి.

పోల్చదగిన విధంగా, నేడు మనం క్రీస్తు యొక్క రక్తముచే రక్షించబడినాము. మనం ఆయన రక్తము ద్వారా రక్షించబడినాము అని క్రొత్తనిబంధన చెప్పినప్పుడు (రోమా. 5:8, 9; ఎఫెసీ. 1:7), మనం క్రైస్తవులుగా మారిన సమయమును, మన ప్రారంభ రక్షణ యొక్క ప్రత్యేక క్షణమును ఇది సాధారణంగా సూచిస్తుంది. మనం బాప్తిస్మము

పొందినప్పుడు, మనం పాప క్షమాపణను స్వీకరించాము (అపొ. 2:38); మనం రక్షించబడినాము (1 పేతురు 3:20, 21), క్రీస్తు రక్తము ద్వారా (ప్రకటన. 1:5), మన పాపములు కడుగబడినాయి (అపొ. 22:16; ఎఫెసీ. 5:26; తీతుకు 3:5). మన ప్రారంభ శుద్ధీకరణ, ఒక విధంగా, గొర్రెపిల్ల రక్తము చే రక్షింపబడిన ఇశ్రాయేలీయులు వలెనున్నది. మన పస్కా గొర్రెపిల్లయైన - యేసుక్రీస్తు ద్వారా మనం రక్షించబడినాము, "మీరు పులిపిండి లేనివారు గనుక క్రొత్తముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండిని తీసిపారవేయుడి. ఇంతే కాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను" (1 కొరింథీ. 5:7).

ప్రతిదిన, నెలవారిగా ఉన్న, వార్షిక పాపపరిహారార్థబలులు, ప్రాయశ్చిత్త దినమున చేయు అర్పణలు అనునవి ఇశ్రాయేలీయులు రక్షణలో నిలిచియుండుటకు అవసరమైయున్నవి. ఇశ్రాయేలీయులు చేసినట్లే: పాపక్షమాపణ కొరకు చిందింపబడిన రక్తముపై ఆధారపడినట్లే నేడు, మనం దేవునికి ఇష్టప్రకారంగా ఉండుటలో నిలచియున్నాము. దేవుని దీవెనలు పొందుటకు మనం నిరంతరం జంతువులను వధించనవసరంలేదు. బదులుగా, మన పాపముల నుండి క్రీస్తు రక్తం మనలను నిరంతరం శుద్ధి చేయును. యోహాను ఇలా వ్రాసెను, "అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల. మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును" (1 యోహాను 1:7). రక్తము చిందించుట ద్వారా వచ్చేది మన మొదటి పవిత్రతయే కాదు గాని మన నిరంతర ప్రక్షాళన కూడా క్రీస్తు రక్తమును చిందించుట ద్వారా పొందవచ్చును.

లేవీ నియమాల ప్రకారము పాపము కొరకైన బలులు అనునవి *ప్రత్యామ్నాయ బలులు*. పాపి ఆ జంతువు యొక్క తలపైన చేతులుంచవలెను, ప్రతీకాత్మకంగా తన పాపాలను జంతువుకు బదిలీ చేస్తాడు. మరణం పొందుటకు అర్హుడైన పాపి యొక్క స్థానంలో ఆ జంతువు చంపబడును. ఈ ఆచారం రాబోయే దానికి సంబంధించిన ఒక విధానంగా (పరిదృశ్యం లేదా చిత్రం) ఉద్దేశించబడినది. పాపి కొరకు జంతు ప్రత్యామ్నాయం అనునది మనం చూచుటకు విశేషంగా ఉన్న గొప్ప వాస్తవికత పద్ధతి: పాపుల కొరకు క్రీస్తు (పురోసూచకము) సిలువలో మరణించినప్పుడు ఆయన ప్రత్యామ్నాయమాయెను.

మెస్సియా, క్రీస్తు, పాపుల కొరకు మరణించును అను వాక్యము యెషయాలో చూడవచ్చు:

> మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచ బడెను మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను. . . . అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగు చున్నది. . . . యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను. . . . అతడు తన్నుతానే అపరాధపరిహారార్థబలిచేయగా. . . . నా సేవకుడు జనుల దోషములను భరించి నకున్న. . . . అనేకుల పాపమును భరించుచు . . . (యెషయా 53:5-12).

పాపుల స్థానంలో మరణించుటకు యేసు వచ్చెనని ఆయన సూచించెను. ఆయన ఇలా చెప్పెను, "మనుష్యకుమారుడు పరిచారము చేయించు కొనుటకు రాలేదు గాని

పరిచారము చేయుటకును అనేకు లకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను" (మత్తయి 20:28; 1 తిమోతి 2:6 చూడండి).

"ఎందుకనగా మనమాయనయందు [క్రీస్తు] దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగాచేసెను" (2 కొరింథీ. 5:21) అని చెప్పినప్పుడు పౌలు క్రీస్తు యొక్క ప్రత్యామ్నాయ మరణం గురించి మాట్లాడటం జరిగింది. ఒక విధంగా మాట్లాడితే, దేవుడు ఆయన చేతులను క్రీస్తుపై చాపి, మానవాళి యొక్క పాపములను ఆయనకు బదిలీ చేసెను. అప్పుడు క్రీస్తు, పాపులు అనుభవించాల్సిన శిక్షను అనుభవిస్తూ, సిలువలో మరణించుటకు దేవుడు అనుమతించెను. మన పాపముల యొక్క అపరాధములను తనపైకి తీసుకొని, మన సొంత పాపముల నిమిత్తము మనం శిక్షింపబడకుండునట్లు, ఆ పాపములకు యేసుక్రీస్తు శిక్ష అనుభవించెను. ఆయన మనకు ప్రత్యామ్నాయంగా, మన స్థానంలో మరణించెను!

## ముగింపు

ఈ గొప్ప సత్యాల నుండి వచ్చిన పాఠాలు అనునవి పాతనిబంధన బలులచే బోధింపబడినవే. (1) దేవుడు పాపమును తీవ్రముగా తీసుకొనును. పరిశుద్ధంగా ఉంటూ, ఆయన పాపమును శిక్షించవలెను. (2) పాపమునకు తగిన శిక్ష మరణము (రోమా. 6:23 చూడండి). (3) యేసుక్రీస్తు యొక్క మరణము మరియు చిందించబడిన రక్తము ద్వారా మన పాపముల నుండి మనం క్షమించబడుటకు దేవుడు మనకొరకు కరుణతో దయచేసెను. (4) దేవుడు కృప ద్వారా దయచేసిన రక్తంచే రక్షించబడుటకు, మనం ఏదో ఒకటి చేయవలెను. రక్షించబడుటకు మొదటిగా, మనం సువార్తకు లోబడవలెను. రక్షింపబడనివారు యేసును ఆయనలో విశ్వసించుట ద్వారా అంగీకరించవలెను మరియు పశ్చాత్తాపపడుటకు ఆయన ఆజ్ఞలను గైకొనవలెను, పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందవలెను అని లేఖనాలు చెప్పుచున్నాయి. నిరంతరం రక్షించబడుటకు, క్రైస్తవులు వెలుగులో నడువవలెనని చెప్పబడినారు. అదేమనగా, క్రీస్తు అనుచరులుగా, అన్నింటిలో దేవుని చిత్తానికి విధేయత చూపించుటకు మనం చేయగలిగినది మనం చేయాలి.

ఇశ్రాయేలు దేవుని కృపచే రక్షించబడినది కానీ ఇశ్రాయేలీయులు దేవునికి విధేయత చూపుటకు ఇంకను వారు చేయగలిగినంత చేయాలి అని చెప్పుటకు ఎటువంటి వైరుధ్యం లేదు. అదేవిధంగా, మనం కృపచేత రక్షించబడినాము (ఎఫెసీ. 2:8, 9) కానీ ఇంకను ఏదో ఒకటి చేయాలి అని చెప్పుటలో ఎటువంటి వైరుధ్యము లేదు. దేవుడు మనకు విస్తరింపజేసినకృపను పూర్తిగా నెరవేర్చుటకు, శాశ్వతంగా రక్షించబడుటకు, మనం సువార్తకు విధేయత చూపి మరియు నమ్మకంగా జీవించవలెను. యేసుక్రీస్తు యొక్క అమూల్యమైన రక్తం ద్వారా పరిశుద్ధపరిచే, దేవుని రక్షణ కృప, మనలో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటుంది. Coy D. Roper

సూచనలు

[1]14వ అధ్యాయము వాస్తవంగా లేవియకాండము మధ్యభాగములో ఉంది, దీనికి ముందు మరియు తర్వాత పుస్తకములో సమానమైన లేఖనాలు కలిగి ఉంది. [2]John E. Hartley, "Atonement, Day of," in *Dictionary of the Old Testament: Pentateuch*, ed. T. Desmond Alexander and David W. Baker (Downers Grove, Ill.: InterVarsity Press, 2003), 54. [3]ఈ అధ్యాయములో ఉన్న సమాచారము పాటుగా, పంచగ్రంథములలో నిర్గమకాండము 30:10 మరియు లేవీయకాండము 23:26-32లో ఉన్న ప్రాయశ్చిత్తార్థదినము సూచిస్తూ ఇది "దేవుని నియమిత సమయాలలో ఒకటి"గా ప్రస్తావించబడినది (లేవి. 23:2). అనేకమైన దైవాపేశములేని రబ్బానిక్ రచనలు ఈ ప్రాయశ్చిత్త దినమును గూర్చి వివరిస్తున్నాయి. క్రొత్తనిబంధనలో, అపొస్తలుల 27:9లో "ఉపవాసదినము" మాట్లాడినప్పుడు అది ప్రాయశ్చిత్త దినమును గుర్చి సూచిస్తుంది అని భావించిరి. [4]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 10. లేవియకాండములో దాని యొక్క ఉపయోగమును బట్టి, అది "ప్రాయశ్చిత్తం" అపవిత్రత మరియు పాపమును తొలగించుటకు చేసే ఒక ఆచారమును సూచిస్తుంది. [5]NIV చెప్తుంది, "అతడు అనుకొనినప్పుడు అతిపరిశుద్ధ స్థలములోనికి అతడు రాకూడదు." ఇతర అనువాదాలు క్రింద చెప్పబడిన వాటిని కలిగియున్నవి: "ఏ సమయములోనైనా [అతడు] రాకూడదు" (NKJV); "నియామక సమయం మినహాయించి. అతడు ప్రవేశించకూడదు" (REB); మరియు "అతనికి ఇష్టమైనప్పుడల్లా అతడు రాకూడదు" (NAB). "పిలువబడకుండా లేదా అక్రమంగా ఆహారోను కూడా యెహోవా యొక్క పరిశుద్ధ సన్నిధిలోకి ప్రవేశించకూడదు," అని Clyde M. Woods వ్యాఖ్యానించారు. (Clyde M. Woods, *Leviticus-Numbers-Deuteronomy*, The Living Way Commentary on the Old Testament, vol. 2 [Shreveport, La.: Lambert Book House, 1974], 38.) [6]Bob R. Ellis, "Mercy Seat," in *Mercer Dictionary of the Bible*, ed. Watson E. Mills (Macon, Ga.: Mercer University Press, 1990), 568. ఇతర అనువాదాలలో 2వ వచనములో ఉన్న "కరుణాపీఠం" అనునది "మందసము మీద కప్పును" (REB), "ప్రాయశ్చిత్తమును" (NAB), "ప్రాయశ్చిత్త కప్పు" (NIV), "కరుణా స్థానము" (CEV) కూడా కలుపుకొనియున్నది. [7]"పిడికెళ్ళు" అనగా "తన చేతుల లోతు నింపుకొనుట." [8]"ప్రధాన యాజకుడు పరిశుద్ధ స్థలమును చూడకుండా ఉండుటకు ఒక తెరను సృష్టించడమే ధూప పొగ యొక్క ఉద్దేశము" అని J. H. Hertz పేర్కొన్నారు. (J. H. Hertz, *Leviticus*, The Pentateuch and Haftorahs [London: Oxford University Press, 1932], 156.) [9]ఈ సందర్భములో పేర్కొనబడిన అర్పణలను పాపపరిహారార్థ బలుల యొక్క అవసరతలు గూర్చి ఉన్న అధ్యాయముతో పోల్చవచ్చు. ప్రధాన యాజకుడు పాపము చేసినట్లైతే, "నిర్దోషమైన ఎద్దును" అతడు అర్పింపవలెను అని లేవీయకాండము 4:3 చెప్పుచున్నది. ప్రజల యొక్క నాయకులలో ఒక పాపము చేసినట్లైతే పాపపరిహారార్థబలిగా "నిర్దోషమైన . . . మేక" అవసరము (4:22, 23). "సమాజమంతా" పాపము చేసినట్లైతే "ఒక ఎద్దు" అర్పణ అనునది అవసరము (4:13, 14). [10]Andrew H. Trotter, Jr., "Atonement," in *Baker Theological Dictionary of the Bible*, ed. Walter A. Elwell (Grand Rapids, Mich.: Baker Books, 1996), 44.

[11]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1977), 736. [12]See Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 233-35. [13]మరియు LXX హెబ్రూ పదమును గ్రీకులో LXX "దూరముగా మోసుకెళ్ళువాడు" గా అనువదించింది, మరియు లాటిన్ వల్గేట్ "చినికి" సమాంతరముగా ఉంది. నేడు ఒకడు నిర్దోషి

అయినప్పటికీ అతనిపై నేరము మోపబడిన యెడల వానికి ఆంగ్లములో ఉపయోగించే పదమే "విడిచిపెట్టబడిన మేక." [14]*అజాజేల్* అనునది "తొలగింపు"నకు అరుదైన సాంకేతిక పదం అని R. K. Harrison తీర్మానించారు. (R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980], 170-71.) [15]"అజాజేల్" అను పదమును సరైన నామవాచకంగా భావించి అనేక ఆధునిక అనువాదాలు దానిని అనువదించకుండా విడిచిపెట్టేసారు (TEV; NJB; NJPSV; REB; NRSV; CEV; NLT; ESV). CEV ఈ క్రింది అనువాదాన్ని/వ్యాకరణమును ఇస్తుంది: "ఒకడు అజాజెల్ దయ్యము ఉన్న ఎడారిలోకి పంపివేయబడును." [16]"అజాజెల్" అనునది దయ్యము యొక్క సరైన నామవాచకం అని Hartley అదే ఆలోచనను ఇష్టపడినారు, కానీ సజీవమైన మేకను ప్రాయశ్చిత్తంగా చేయుటకు దయ్యమునకు అర్పణగా పంపబడలేదని ఆయన నొక్కి చెప్పారు. (Hartley, 59.) [17]Mishnah *Yoma* 6.6. [18]Wenham, 233. [19]ఈ అధ్యాయంలో "పరిశుద్ధ స్థలము" అను వ్యక్తీకరణ గుడారంలోని "అతిపరిశుద్ధ స్థలం" అని పిలువబడుతున్న దానిని సూచించుటకు కొన్నిసార్లు (16:2, 17పైనున్న వ్యాఖ్యలు చూడండి). ప్రత్యక్షపు గుడారము (గుడారమే) రెండు విభాగాలను కలిగి యున్నది: (1) బయట విభాగమైన, పరిశుద్ధ స్థలం, అక్కడ దీపవృక్షం, రొట్టెల బల్ల, ధూప బలిపీఠము ఉంటుంది; మరియు (2) చిన్నదైన లోపలి విభాగం, అతిపరిశుద్ధ స్థలం, అక్కడ సాక్ష్యపు మందసము ఉంటుంది. అడ్డతెర అనునది ఆ రెండు భాగాలను విభాగిస్తుంది; ప్రధాన యాజకుడు అడ్డతెర గుండా పరిశుద్ధ స్థలములో నుండి అతిపరిశుద్ధ స్థలంలోకి వెళ్ళును. [20]Harrison, 174. ఈ కడుగుకొనుట అనునది గుడారము ఎదుటనున్న ఆవరణములోని గంగాళములో జరిగేదని ఇతరులు సూచిస్తున్నారు.

[21]ఏడవ నెలలో రెండు ఇతర ప్రత్యేక పండుగలు లేదా పరిశుద్ధ దినములు ఆచరింపబడేవి: ఏడవ నెలలో మొదటి దినమున, శృంగధ్వనుల పండుగ (యూదుల నూతన సంవత్సరం), మరియు ఏడవ నెలలో పదిహేనవ దినమున ప్రారంభమై ఆ తరువాత ఏడు దినములు జరిగే పర్ణశాలల పండుగ (23:23-36). [22]ఉదాహరణకు, చూడండి, Don DeWelt, *Leviticus*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1975), 270. ఉపవాసము అనునది కీర్తనలు 35:13 మరియు యెషయా 58:3, 5లో ఉన్న తననుతాను ఆయాసపరచుకొనుటతో సంబంధం కలిగియున్నది. [23]ఈ ఆజ్ఞ పెంటాటుక్లో వేరొకచోట పునరావృతమవుతుంది (లేవీ. 23:27-32; సంఖ్యా. 29:7). [24]తననుతాను దు:ఖపరచుకొనుటలో విఫలమైన లేదా ప్రాయశ్చిత్త దినమున విశ్రాంతి తీసుకొనుటకు విఫలమైన వారికి ఉన్న తీవ్రమైన పరిణామాల కొరకు లేవీయకాండము 23:29, 30 చూడండి. [25]ఆ నియమానికి మినహాయింపు లేవీయకాండము 5:11-13లో కనుగొనబడినది. ఎవరైనా చాలా బీదవారైతే, వాడు అపరాధ పరిహారార్థబలిగా కొంచెం పిండిని ఆయనకు ఇవ్వగలడు అని అది చెప్పుచున్నది. [26]ఇశ్రాయేలీయుల బలులు మరియు వారు ఎందుకు అర్పించారు అనే కారణాల కొరకైన మరింత సమాచారం కొరకు Coy D. Roper, *Numbers*, Truth for Today Commentary (Searcy, Ark.: Resource Publications, 2012), 516-24 చూడండి. [27]యేసు ఆయన మరణంతో ముగిసే శోధనలకు ముందు నిర్బంధంలోకి తీసుకొనబడినప్పుడు, ఆయన అలా చేయాలని ఎంచుకున్నట్లైతే, ఆయన సిలువను తప్పించుకునేవాడని ఆయన పేర్కొన్నాడు. "ఈ సమయమందు నేను నా తండ్రిని వేడుకొనలేననియు, వేడుకొనినయెడల ఆయన పండ్రెండు సేనా వ్యూహములకంటె ఎక్కువ మంది దూతలను ఇప్పుడే నాకు పంపడనియు నీవనుకొను చున్నావా?" (మత్తయి 26:53) అని యేసు ఆయన శిష్యులను చెప్పెను. [28]"యేసు రక్తం ముందుకు అదేవిధంగా వెనుకకు ప్రవహించినది. క్రీస్తుకు 2,000 సంవత్సరాల తర్వాత జీవిస్తున్న వ్యక్తులకు క్రీస్తుకు 1,400 సంవత్సరాలు ముందు జీవించిన ప్రజలకు దాని ప్రక్షాళన శక్తి లభించింది," అని కొందరు ప్రసంగీకులు కొన్నిసార్లు చెప్పియుంటారు. [29]1 కొరింథీయులకు 10:1, 2లో పౌలు అటువంటి పోలికను చేశాడు.